

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శనివారం 30 నవంబర్ 2024 పేజీలు 12


## కెసిఆర్ వ్యక్తి కాదు...

# ఒక చరిత్ర

## ఘనంగా మేడ్చల్ జిల్లా దీక్షా దివాస్ కార్యక్రమం




దుండిగల్ మేజర్ న్యూస్ : సమైక్య ప్రభుత్వాల పాలనలో అడుగడుగునా వివక్షతకు గురైన ప్రాంతం తెలంగాణ. స్వరాష్ట్ర సాధనతోనే తెలంగాణ దశ, దిశను మార్చేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజు నవంబర్ 29, 2009 ను స్మరించుకుంటూ నిర్వహించే కార్యక్రమం దీక్షా దివాస్. దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమానికి దీక్షా దివాస్ కార్యక్రమ ఇంచార్జ్, ముఖ్యఅతిథిగా శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ తో పాటుగా బిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లా రెడ్డి, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లు పాల్గొన్నారు. మిగతా 2లో

## ఎక్కడికి పోతున్నై విద్యార్థుల ఫీజుల డబ్బులు

- విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకుండా విజయోత్సవాలా?
- ఫీజు బకాయిలు రాక రక్తాన్ని- కిడ్నీలు అమ్ముకుంటున్న విద్యార్థులు.
- కాంట్రాక్టుల బిల్లులు చెల్లిస్తారు విద్యార్థుల ఫీజులు చెల్లించరా
- 4000 కోట్లను వెంటనే విడుదల చేయాలి, లేకుంటే ప్రభుత్వం అంతు చూస్తాం
- తెలంగాణ ఉద్యమం తరహాలో మరో విద్యార్థి ఉద్యమం తథ్యం
- ఫీజుల పోరులో ప్రభుత్వంపై భగ్గుమన్న ఆర్. కృష్ణయ్య




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎక్కడికి పోతున్నై విద్యార్థుల ఫీజుల డబ్బులు, రూ.4000 కోట్ల బకాయిలను విడుదల చేయకుంటే ప్రభుత్వంపై విద్యార్థులు తిరగబడతారని, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి గతి పడుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వక, ఫీజులు కట్టలేక విద్యార్థులు రక్తాన్ని, కిడ్నీలను అమ్ముకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం తన ముద్దు నిద్రను వీడక పోవడం సిగ్గుచేటుగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. శుక్రవారం తెలంగాణ బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆద్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో వివిధ విద్యార్థి, యువజన, బీసీ సంఘాలు, విద్యార్థులతో కలిపి ఫీజుల పోరు మహాసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్ కృష్ణయ్య బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ నీల వెంకటేష్ తో కలిసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్/పీజీ/డిగ్రీ తదితర కాలేజీ కోర్సులు చదువుతున్న 16 లక్షల 75వేలమంది బీసీ/ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ విద్యార్థుల స్కాలర్షిప్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు రూ.4వేల కోట్లు వెంటనే చెల్లించాలని, లేని పక్షం లో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కోర్సు పూర్తి అయినవారికి సర్టిఫికెట్లు రాక, ఉన్నత కోర్సులు,విదేశీ , స్వదేశీ ఉద్యో గాలు కూడా పొందడం లేకపోతున్నారన్నారు. మిగతా 2లో

# పట్టణ జీవవైవిధ్యాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : పట్టణ జీవవైద్యాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. పట్టణ ప్రాంతాల్లో జీవవైవిధ్య ప్రాముఖ్యత, జీవవైవిధ్యాన్ని కాపాడటం, సంరక్షించడం పై సామాజికంగా మరింత అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని ఆమె అన్నారు. జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, ఐ.సి.ఎల్.ఇ.ఐ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు పట్టణ జీవవైవిధ్యం పై నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో భాగంగా శుక్రవారం బేగంపేటలోని తాజ్ వివంత హోటల్ లో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో పట్టణ ప్రాంతాల్లో జీవవైవిధ్యాన్ని కాపాడటం, సంరక్షించడం, దాని ప్రాముఖ్యతను తెలియజేయడం, అభివృద్ధి, పట్టణీకరణ తో జీవవైవిధ్యం ఏ విధంగా ప్రభావితం అవుతుందో చర్చించడం తో పాటు పట్టణ జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి తీసుకోవాల్సిన చర్యల పై చర్చించడం, జీవవైవిధ్యానికి సంబంధించిన వివిధ అంశాలపై




అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఆరోగ్యకర నగరాలు, స్థిరత్వమైన పట్టణాభివృద్ధిలో పట్టణ జీవవైవిధ్యం అత్యంత కీలకమైందన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో గాలి, నీటి నాణ్యత నుండి పట్టణ పర్యావరణ వ్యవస్థల మొత్తం స్థితిస్థాపకత వరకు ప్రభావితం చేస్తుందన్నారు. పట్టణ వ్యవస్థను మరింత పటిష్టంగా ఉండటానికి జీవవైవిధ్యం ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచ ఆర్థిక ఫోరం మేరకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నగరాలు గ్లోబల్ జిడిపిలో 80 శాతం కంటే ఎక్కువ వాటా కలిగి ఉంటాయని అన్నారు. కానీ అదే సమయంలో మూడు వంతుల గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలు ముఖ్యంగా ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు వంటి కేంద్రాల నుండి వస్తున్నాయని, డబ్ల్యు.ఈ.ఎఫ్ నివేదిక ప్రకారం దాదాపు 30 లక్షల కోట్ల రూపాయాల విలువైన ఆర్థిక కార్యకలాపాలు బయోడైవర్సిటీ లోపం వల్ల ప్రమాదంలో ఉన్నాయని అంచనా గలదన్నారు. అర్బన్ బయోడైవర్సిటీ పరిరక్షణలో హైదరాబాద్ నగరం గుర్తింపు పొందిందన్నారు. మిగతా 2లో

# పట్టణ జీవవైవిధ్యాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత



**మొదటి పేజి తరువాయి :**విభిన్న పర్యావరణ వ్యవస్థలు, పచ్చదనం పెంపు, ప్రకృఎతితో అనుసంధానం చేసే ప్రణాళికలు అమలు చేయడం ద్వారా ఇతర నగరాలకు హైదరాబాద్ మోడల్ గా నిలుస్తుందన్నారు. జీవవైవిధ్యాన్ని రక్షించడంలో, మెరుగు పర్చడంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. పచ్చని ప్రదేశాలను పెంచడం, సహజ ఆవాసాల ను పరిరక్షించడం, బయో కారిడార్ల ఏర్పాటు, జలాశయాల పరిరక్షణ, అర్బన్ బయోడైవర్సిటీ (యు.బి.డి విభాగం) ఆధ్వర్యంలో విస్తృఎత పూల తోటలు, పచ్చటి ప్రాంతాల అభివృఎద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరం యు.ఎన్.ఇ.పి గ్రీన్ సిటీస్ ప్రోగ్రాం మరియు ఇంటర్నేషనల్ అర్బన్ పార్క్స అవార్డ్స ద్వారా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిందన్నారు. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ, ఐ.సి.ఎల్.ఈ.ఐ వంటి సంస్థల భాగస్వామ్యంతో పర్యావరణ సమతుల్యతను నిర్ధారించడంలో తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బయోడైవర్సిటీ పరిరక్షణలో హైదరాబాద్ నగరం ముందుందని, ప్రజల భాగస్వామ్యంతో, ఆచరణాత్మక ప్రణాళికలతో మరింత ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. హెచ్.ఎం.డి.ఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ... పట్టణ అభివృఎద్ధి ప్రణాళిక లో బయోడైవర్సిటీ ని ఒక అంతర్భాగంగా తీసుకోవడం అవసరమన్నారు. పచ్చదనాన్ని, ప్రకృఎతి ఆధారిత పరిష్కారాలను ప్రోత్సహించడంలో పట్టణ పాలక సంస్థల పాత్ర కీలకమన్నారు. బహుళ శాఖల మధ్య సమన్వయం కల్పించడంతో బయోడైవర్సిటీ పరిరక్షణలో మరింత పురోగతి సాధించవచ్చున్నారు. జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ ఛైర్ పర్సన్ సి.అచలేందర్ రెడ్డి మాట్లాడుతూ... బయోడైవర్సిటీ పునరుద్ధరణకు భారత ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ విధానాలు, లక్ష్యాలు దేశంలో అర్బన్ ఏకో సిస్టం ల పునరుద్దరణ లక్ష్యంగా గలద న్నారు. హైదరాబాద్ నగరంలోని బయో కారిడార్ల అభివృఎద్ధి ఇతర నగరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. సమిష్టి కార్యక్రమాలతో జీవవైవిధ్య పరిరక్షణ లో పెద్ద ఎత్తున మార్పులు తీసుకురావాలని సూచించారు. ఈ సదస్సులో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ అడ్వైజర్ రఘు కుమార్ కొడాలి, జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ సెక్రటరీ డా.బి.బాలాజీ, డా.బిక్షం గుజ్జ, డా.జి.చంద్రశేఖర్ రెడ్డి, హరీష్ చంద్ర ప్రసాద్ యార్లగడ్డ, ఐ.సి.ఎల్.ఈ.ఐ అసోసియేట్ డైరెక్టర్ డా.మోనాలిస సేన్, డా.సాయిరాం రెడ్డి పాలిచెర్ల, సంజీవ్ కార్వే, రోజ్ కోట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నయాన్ బెన్ పెదాడియా, వివిధ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపల్ కమీషనర్లు, అటవీ శాఖ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎం.ఎస్.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు తార్లపల్లి కృష్ణ-కార్యదర్శి ఆర్. వేంకటేష్‌లకు ఘన సత్కారం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భాగ్యనగర్ మున్సిపల్ జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ (గుర్తింపు యూనియన్)రిజిస్టర్డ్ నెం.బి-1157 (బి.ఎం.ఎస్.) యూనియన్ ప్రధాన కార్యదర్శి టి. కృష్ణ,శుక్రవారం ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమితులయిన తార్లపల్లి కృష్ణ,జిల్లా కార్యదర్శి ఆర్.వేంకటేష్‌లను యూనియన్ అధ్యక్షులు జి. రాజేశ్వర్‌రావు,ఖైరతాబాద్ జోనల్ అధ్యక్షులు వెంకటేష్,ప్రధాన బాడీ సెక్రెటరి రూపేష్ జయకృష్ణ, మహిళా సెక్రెటరి మనోరమ,శ్రీకాంత్ భరత్,రాఘవేంద్ర,చంద్రశేఖర్,గంగమ్మ,పుష్పమ్మలను వారందరుకల్సి ఘనంగా సత్కరించి,వారికి శుభకాంక్షలు తెలియజేశారు.

## నారాయణ సేవా సంస్థాన్‌లో ఘనంగా డా.బి. రాఘవేంద్రరావు జన్మదినోత్సవ వేడుకలు




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః బొందాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్ డా. బి. రాఘవేంద్రరావు 50వ జన్మదినోత్స వేడుకలను సుల్తాన్‌బజార్‌లోని నారాయణ సేవా సంస్థాన్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంస్థాన్ రాష్ట్ర ప్రధాన పి.ఆర్.ఓ. రిదేష్ జాగిర్దార్,గుజరాతి సమాజ్ బ్రాహ్మణ్ సమాజ్ అధ్యక్షులు తరుణ్ మెహతాలుకల్సి ప్రత్యేకంగా డా. బి. రాఘవేంద్రరావును శాలువాకప్పి ఘనంగా సత్కరించి, ఆయనకు జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. రాఘవేంద్రరావు ప్రత్యేకంగా 25 మంది నిరుపేద వికలాంగులకు ఆర్టిఫిషియల్ లింబ్స్,కాలిపర్స్‌లను అందజేశారు.

# కెసిఆర్ వ్యక్తి కాదు... ఒక చరిత్ర



**మొదటి పేజి తరువాయి :**ఈ సందర్భంగా దీక్షా దివాస్ ప్రారంభ సూచికగా తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు అమరవీరుల స్తూపానికి పూలను వేస్తూ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జాతిపిత అయిన కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన స్వామి గౌడ్ మాట్లాడుతూ 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షతకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధనతోనే అభివృఎద్ధి చెందుతుందని భావించిన తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజే ఈ దీక్షా దివాస్ అని అన్నారు. రాష్ట్రాన్ని సాధించడమే కాక, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల కాలంలోనే దేశ తలసరి ఆదాయాన్ని మించిన ఆదాయంతో అభివృఎద్ధి చేసిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందన్నారు. కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు భయపడిన నాటి యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలియజేస్తూ అప్పటి హోం శాఖ మంత్రి చిదంబరం ద్వారా అర్ధరాత్రి ప్రకటన చేయించారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. నేటి కాంగ్రెస్ పాలకులు మాత్రం తెలంగాణ చరిత్రలో కెసిఆర్ ని తెలంగాణ ప్రజలు మర్చిపోయే విధంగా అభివృఎద్ధి చేస్తామంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ..** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడ ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా మా వాళ్లేనంటూ సంక్షేమం, అభివృఎద్ధిలో కుల, మత, ప్రాంతాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాలలో జలసిరులు నింపి సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అభివృఎద్ధిలో దేశంలోనే అగ్రపదాన నిలిచిన హైదరాబాద్ నగరాన్ని అండర్ పాసులు, ఫ్లై ఓవర్ లు, మెట్రో విస్తరణతో మరింత అభివృఎద్ధి చేసిన ఘనత కెసిఆర్ మార్గదర్శకత్వంలోని టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలలో వారు చేసిన అభివృఎద్ధి శూన్యమని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చిన పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలిచే పరిస్థితి లేదని, ఎన్నికలు ఎప్పుడైనా బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు తమ మద్దతును తెలియజేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వంతో కొట్లాడి ప్రజా సంక్షేమాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు కాలనీలలో ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల వద్దకు తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత



నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించి రానున్న జిహెచ్ఎంసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా మరో మారు రెపరెపలాడే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎక్కడికి పోతున్నై విద్యార్థుల ఫీజుల డబ్బులు

**మొదటి పేజి తరువాయి** ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి లేకుంటే ఎమ్మెల్యేలు, మంత్రులను తిరగనివ్వమని హెచ్చరించారు. బిసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ.. ఒక్క పైసా కూడా విద్యార్థులకు ఫీజులు చెల్లించకుండా ప్రభుత్వ మాత్రం విజయోత్సవాలు చేసుకోవడం విడ్డూరం అన్నారు.కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తూ.. విద్యార్థుల వందల కోట్లు చెల్లించకపోవడం దురదృఎష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా బకాయిల బిల్లులు ఇవ్వరా అంటూ ప్రశ్నించారు.గత నాలుగు నెలలుగా విద్యార్థులు రోడ్లమీద వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గర్జించారు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్ల మీద ఉన్న ప్రేమ ,విద్యార్థుల పైన లేదని ఎద్దేవ చేశారు. గతంలో స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని తామే నచ్చజెప్పి పునః ప్రారంభం చేసామన్నారు. కానీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు. ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవదికంగా బంద్ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గౌరిగే మల్లేశ్ యాదవ్, గుజ్జ సత్యం, నీల వెంకటేష్, నందా గోపాల్, పగ్గెళ్ళ సతీష్, వంశీ, చంద్రశేఖర్, మోదీ రాందేవ్, నర్సింహా, బాలయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్‌లో ప్రైవేట్ భూములపై వక్ఫ్ బోర్డ్ పెత్తనం ఏంటి? : ఆకుల సతీష్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : దుండిగల్ మొత్తం-72, కొంపల్లి మొత్తం-4, నాగులూరు మొత్తం- 3 సర్వే నెంబర్ల నందు వక్ఫ్ బోర్డు చెందిన 244 ఎకరాల భూమి, కానీ 27-8-2024 దాదాపూ 2116 ఎకరాల ప్రవేట్ భూములు చట్టం విరుద్ధంగా నిషేధిత జాబితాలో పెట్టడంపై వక్ఫ్ బోర్డ్ పెత్తనం ఏంటి అని ఆకుల సతీష్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ దుండిగల్ మండల్ పరిధిలో వక్ఫ్ బోర్డు సంబంధించిన ఆస్తులు రెవెన్యూ రికార్డు ప్రకారం 244.15 ఎకరాలు మాత్రమే, అంతేకాకుండా వక్ఫ్ బోర్డు గెజిట్ 7-ఏ, తేది 16-2-1989 ప్రకారం దాదావుగా 220 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో ఉన్నట్లుగా చూపిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. దానిపై పూర్తిస్థాయిలో ఫిర్యాదులు కానీ, ప్రజల దృాఎష్టికి తీసుకురావడం కానీ జరగలేదన్నారు. కానీ 2017 సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ప్లాట్ నంబర్ ఎస్-49/ ఎస్ఎల్ఆర్ /2017, తేది 04-10-2 017వక్ఫ్ బోర్డు సీఈవో జిల్లా కలెక్టర్ కు లెటర్ రాస్తూ 89 గెట్ నోటిఫికేషన్ ప్రకారం రెవెన్యూ వెరిఫికేషన్ చేసి దాని ప్రకారం స్కెచ్ ప్లాన్ వేసిస్తే సంబంధిత వక్ఫ్ బోర్డు భూములను చట్టబద్ధం చేస్తాం, రిజిస్ట్రేషన్ శాఖలో నిషేధిత జాబితాలో పెట్టడానికి అవకాశం ఉంటదని రాయడం జరిగిందన్నారు. కానీ రెవెన్యూ, కలెక్టర్ అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యమో లేక కావాలనే చేయకపోవడం వల్లనో మళ్లీ వక్ఫ్ బోర్డు అధికారులు వారికి సంబంధించిన దాదావు 100 సర్వే నెంబర్లలో విస్తరించి ఉన్న 244 ఎకరాల భూమికి బదులుగా అన్ని సర్వే నెంబర్లలో అదే మొత్తంలో భూమిని ఎంటర్ చేయడం వల్ల దుండిగల్ గ్రామంలో సర్వే నంబర్ 84,91,101, 736,746,749 -91 ఎకరాలు నిషేధిత జాబితా అలాగే సర్వే నెంబర్ 125, 128 ,718, 717, 722 ,723, 823 ,959, 981-354 ఎకరాలు, 24, 25 26 28 29 82 88 89 94 121 122 173 467 732 733 734 739 740 741 911 928,957,958 నందు 1260 ఎకరాలు భూములు/భవనాలు, 31 75 725 728 964 965 నందు 204 ఎకరాలు, 914 933, 947, 948, 950 నందు 25 ఎకరాలు, 22 23 100 738 956 నందు 22 ఎకరాలు, 83 123, 124, 912, 917 నందు 15 ఎకరాలు వక్ఫ్ బోర్డు భూమి అంటూ ఏ విధంగా ప్రైవేటు భూములను నిషేధిత జాబితాలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్, ఐజి జ్యోతి బుద్ధ ప్రసాద్ ఇష్టారాజ్యంగా నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఏ విధంగా చట్టబద్ధం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంపల్లి గ్రామంలో 33,34,36,166,179,180,181 నందు 25 ఎకరాల పైచిలుకు వక్ఫ్ బోర్డు ఆస్తిగా నిషేధిత జాబితాలో ఏ విధంగా పెట్టారని, నాగలూరు గ్రామంలో సర్వేనెంబర్ 24, 354, 143,161,162,163 నందు దాదావు 10 ఎకరాలు ప్రవేటు భూములను వక్ఫ్ బోర్డ్ భూములుగా నిషేధిత జాబితాలో పెట్టడం జరిగిందన్నారు. మూడు గ్రామాలకు ప్రైవేట్ సర్వే నెంబర్లలో ప్రైవేటు భూములు దాదావు 2100 ఎకరాలు వక్ఫ్ బోర్డు ఆస్తులంటూ ఎలా నిషిద్ధ జాబితాలో పెడతారని ప్రశ్నించారు. దుండిగల్ మండల్ పరిధిలో రెవెన్యూ అధికారుల రికార్డు ప్రకారం, వర్క్ బోర్డు సీఈవో ఉత్తర్వుల ప్రకారం కూడా 244 ఎకరాలు మాత్రమే కానీ సరైన విధంగా సర్వే నెంబర్ వారిగా ఎంత భూమి ఉందో పేర్కపోవడం వల్ల 2111 ఎకరాల ప్రవేట్ భూములను, బిల్డింగులను నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే వక్ఫ్ బోర్డు సంబంధించిన 244 ఎకరాల భూమిని సర్వే నెంబర్ వారిగా రెవెన్యూ అధికారుల నుంచి పూర్తిస్థాయిలో స్కెచ్ ప్లాన్, రిపోర్టులు తెప్పించుకున్నాంక మాత్రమే నిషేధిత జాబితాలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారుల వద్ద నమోదు చేయాలని, తక్షణమే దాదావు 2000 ఎకరాల ప్రైవేటు భూములను, భవనాల వక్ఫ్ బోర్డు ఆస్తులంటూ నిషేధిత జాబితాలో రిజిస్ట్రేషన్ కాకుండా రిజిస్ట్రేషన్ శాఖ వద్ద నమోదు చేయడం తక్షణమే తొలగించాలని, బోర్డ్ ఆస్తులు తప్ప మిగతా ప్రైవేట్ ఆస్తులు రిజిస్ట్రేషన్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందు, అరుణ్ రావు, శ్యాం కుమార్ రెడ్డి, మహేందర్, ఈశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను తెచ్చిన దీక్షాదివస్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : మాజీ సీఎం కేసీఆర్ నాడు నిర్వహించిన దీక్షాదివస్ తెలంగాణఉద్యమాన్ని మలుపుతిప్పి తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం కల సాకాంమైందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు.రాంనగర్ చౌరస్తాలో జరిగిన దీక్షాదివస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని అన్నిడివిజన్ల బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేసారు.

# 5 ఏళ్ల నిరీక్షణకు నేడు శ్రీకారం

**- అభివృద్ధికి కేరాఫ్ గా కాంగ్రెస్ ప్రభుత్వం - కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :లింగోజిగూడ డివిజన్ మైత్రి నగర్ కాలనీలో రోడ్ నో 8 లో గత ఐదు సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరిన గత ప్రభుత్వం లో అట్టి పనులు జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అట్టి రోడ్డు పనులను పూర్తి చేసినట్లు లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిహెచ్ఎంసి ఈ ఈ కార్తీక్ , డి ఈ రవిచంద్ర ,ఏ ఈ విజయ్ మరియు కాలనీ వాసులతో కలిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైత్రి నగర్ కాలనీవాసులు గత ఐదు సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరిన చేపట్టలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలలో రోడ్డు నిర్మాణాలు ,డ్రైనేజీ నిర్మాణాలు ఇతర సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు .ఏ సమస్య ఉన్న పార్టీలకు అతీతంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు .ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఎన్నికల తర్వాత ప్రజా సమస్యల ముఖ్యమని అన్నారు మరియు ఎక్కడ సమస్యలు వున్నానా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# నేడు ఇన్నోవేషన్ మారథాన్ కాంపిటీషన్‌లో పాల్గొనేందుకు చివరి రోజు-డి.ఈ.ఓ. ఆర్.రోహిణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః 2-24-25 సంవత్సరానికిగాను ఇన్నోవేషన్ మారథాన్ కాంపిటీషన్‌లో పాల్గొనేందుకు దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 30వ తేదితో గడువు ముగుస్తుందని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ఓ ప్రకటనలో తెలిపారు. నీతి అయోగ్,అటల్ ఇన్నోవేషన్ మిషన్,యూనిసెఫ్,కేంద్ర ప్రభుత్వం పరిధిలోని ఇన్నోవేషన్ విభాగం ఏ.ఐ.సి.టి.ఈ. సహకారంతో ఈ కార్యక్రమంను రూపొందించారనిపూర్తి వివరాలకు తమ వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేయాలని ఆమె కోరారు. విద్యార్థులు తమ ఆలోచనలు సైతం అందులో పొందుపర్చాల్సి ఉంటుందని,సమాజం ఏదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేవిధంగా ప్రాజెక్టులను రూపకల్పన ఉండాలని ఆమె చెప్పారు. 2025 జనవరిలో 1000 మంది విజేతలను ప్రకటిస్తారని,అదే ఏడాది మే నెలలో విజేతలకు బహుమతులను అందజేస్తారన్నారు. ఈ పోటీలో ప్రతి రాష్ట్రంనుంచి 30 బృందాలను విజేతలుగా ప్రకటిస్తారని,జూలై,29న దేశ వ్యాప్తంగా నిర్వహించే అతి పెద్ద ఇన్నోవేషన్ పోటీలో వీరు పాల్గొనవల్సి ఉంటుందన్నారు. స్కూల్ ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రధానోపాధ్యాయులు,గైడ్ టీచర్స్ విద్యార్థులను సంసిద్ధం చేయాలని, అధిక సంఖ్యలో పాల్గొనేలా విద్యార్థులకు ప్రోత్సహించాలని ఆమె సూచించారు. 6వ తరగతినుంచి 12వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని,సందేహాలకు ఫోన్ 7799171277 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# ఆధ్యాత్మిక శోభ...సహస్ర దీపాలంకరణ..!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :శ్రీవిద్యాశక్తిపీఠం వ్యవస్థాపకులు నారాయణం చక్రవర్తి శర్మ ఆధ్వర్యంలో ఆర్‌కే పురం, అల్కాపురిలో కార్తీకమాస పర్వదినాన్ని పురస్కరించుకుని కార్తీకమాస రుద్రయాగ మహోత్సవం జరుగుతుంది. రుద్రాభిషేకం,రుద్రక్రమార్చన,సహస్రదీపాలంకరణ సేవ కార్యక్రమాలను నిర్వహించారు.శనగల ఫణిశర్మ,కర్లపాలెం లక్ష్మీకామేశ్వరి, సర్వభోమారావు, వజ్ఝసుధాకరశర్మ, దడిగం రాం సుధాకరశర్మ, నిరంజన్‌దేశాయ్, ఉప్పల అనిల్‌కుమార్ దంపతులు, ,పుష్పల బాల సుబ్రహ్మణ్యశర్మ,నాగార్జునశర్మ, రజని ,యాంకర్ సీనియర్ జర్నలిస్టు శిల్పిక, అర్పిత, సాయికిరణ్‌శర్మ, తేజ, రాకేశ్,సురేశ్,లలిత, విజయ్‌దుర్గ, మంజుల, శివలతో పాటు పెద్ద ఎత్తున భక్తబృందాలు పాల్గొన్నాయి.



# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30.10.2024 పార్టీ సభ్యత్వం 2024-26 వునరుద్ధరణ చేసుకుని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లతో పాటు ఇతర రాష్ట్రాలు, విదేశాలలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులకు సభ్యత్వ నమోదు / వునరుద్ధరణ చేస్తున్నట్లు మల్కాజ్గిరి పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, డా.లీడర్ నర్సింహారెడ్డి తెలిపారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త కంభంపాటి రామ్మోహనరావు, పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు పర్యవేక్షణలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా లీడర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు. సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని సూచించారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 130 సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ బస్తీలో రాష్ట్ర ఐఎన్టియుసి అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వాములు పాడిన భక్తి, భజన గీతాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, రమేష్ మంజుల్కర్, వీరేష్ గుప్తా, నాగరాజు, కే శంకర్, వాణి, సదానంద, అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఘనంగా...'దీక్ష దివాస్'

● భారీ ర్యాలీగా...దుండిగల్‌కు తరలిన 'గులాబీ దండు'. ● 'కేసీఆర్' రాజీలేని పోరాటంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం

● కేసీఆర్ పదేళ్ళ పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ దక్కాయి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమ రథసారథి, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన రాజీలేని పోరాటం, తెలంగాణ కోసం తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టేందు కు సిద్ధమైన రోజు 'దీక్ష దివస్' అని ఇది ఒక ఛారిత్రాత్మక ఘట్టమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి చౌరస్తాలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలాలి, వినాయక్ నగర్ ,గౌతంనగర్, నేరేడ్ మెట్,ఈస్ట్ ఆనంద్ బాగ్, మల్కాజిగిరి డివిజన్ ల నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారినుద్దేశిం చి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... 2001లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ టీఆర్ఎస్ ను స్థాపించి, మలిదశ ఉద్యమాన్ని పరుగులెత్తించారని తెలిపారు. శాంతియుత మార్గంలో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకుని వెళ్ళారని తెలిపారు. కరీంనగర్ లో సింహగర్జన ద్వారా ఉద్యమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. అప్పటికే శ్రీకాంతచారి ప్రాణత్యాగం, పోలీస్ కిష్టయ్య బలిదానం చేసుకోవడంతో కేసీఆర్ చలించి పోయారని చెప్పారు.కేసీఆర్ చచ్చుడో...తెలంగాణ వచ్చుడో అంటూ ప్రకటించి, తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆమరణ దీక్ష చేపడితే అనూహ్యమైన ప్రజామద్దతు లభించిందన్నారు. దీంతో దిగివచ్చిన నాటి కేంద్ర ప్రభుత్వం పరిస్థితి అదుపు తప్పుతోందని గ్రహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్, పదేళ్ల పాటు బంగారు పాలన అందించారన్నారు. రైతాంగా నికి రైతుబంధు, పింఛన్ల పెంపులాంటి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారని కొనియాడారు.


**★భారీ ర్యాలీగా...దుండిగల్ కు 'గులాబీ దండు'...**దీక్ష దివాస్ రోజును పురస్కరించుకుని మల్కాజిగిరి చౌరస్తాకు భారీగా తరలి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుక జరుపుకొని, అక్కడి నుండి భారీ కారు ర్యాలీ నిర్వహించారు.మార్గమధ్యలోఅల్వాల్ వద్ద కార్యకర్తలతో దీక్ష దివాస్ వేడుకను జరుపుకొని, అనంతరం దుండిగల్ లోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ , తెలంగాణ ఉద్యమకారులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు , బి.ఆర్.ఎస్ అనుబంధ కార్యవర్గం సభ్యులు పలువురు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## అధికారులతో కలిసి కార్పొరేటర్ రాగం గోపి నగర్, నెహ్రూ నగర్ లలో పాదయాత్ర



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.శుక్రవారం నెహ్రూ నగర్, గోపినగర్ లలో జలమండలి,విద్యుత్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించారు.అనంతరం స్థానిక కాలనీ వాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక వాసులు కార్పొరేటర్ కి పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ..గోపి నగర్, నెహ్రూ నగర్ లలో సీసీ రోడ్లు దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన చోట్ల ఎమ్మెల్యే గాంధీ తో, అధికారులతో చర్చించి త్వరలోనే సీసీ రోడ్డు పనులను చేపట్టి వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో కాలనీల వారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ స్తంభాలను తొలగించి క్రమపద్ధతిగా ఏర్పాటు చేసి, కరెంట్ వైర్లను ఇండ్లపై వేలాడకుండా సరైన విధంగా సమకూర్చాలని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి కార్పొరేటర్ గారు ఆదేశించారు. స్థానికవాసులు సీసీ రోడ్డు వేసే సమయంలో సంబంధిత అధికారులకు వారి బృందానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, ఎలక్ట్రికల్ నల్లగండ్ల సెక్షన్ లైన్ ఇన్స్పెక్టర్ శ్యామ్, కాన్స్టిట్యూన్సీ జనరల్ సెక్రటరీ యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నెహ్రూ నగర్ యూత్ ప్రెసిడెంట్ గఫ్ఫార్, బాపునగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్, నర్సింహా, మహేందర్ సింగ్,



దస్తగిర్, తుకారామ్, షైక్ రాజాక్, గఫ్ఫుర్, సాయి కిరణ్ గౌడ్, రంజిత్, యాకయ్య, మల్లేశం, ఉపేందర్, శంకర్ సింగ్, సర్వేష్, విజయ్, హరీష్, ఫక్రుద్దీన్, రమేష్, రవి, రియాజ్, ఖాజా, ఇజాజ్, ఇలియాజ్ మహిళలు దివ్య, నిరూప, గౌసియా బేగం, మేరీ, పుష్ప, అనుపమ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గోపన్‌పల్లిలోని తాండ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గోపన్పల్లిలోని తాండ చెరువులో సుమారు 40 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని శుక్రవారం చందానగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం గోపన్పల్లిలో చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికులు చందానగర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని



పరిశీలించి రౌండ్ నెక్ క్రీమ్ కలర్ టీ-షర్ట్, కాకి కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, కుడి చేతికి సిల్వర్ కలర్ కడియం, ఎడమ చేతికి రబ్బర్ బ్యాండ్ ఉన్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చెరువులోని చేపలు మృతిని ముఖంపై,చేతులపై తినడంతో గుర్తించలేదని తెలిపారు.కేసు నమోదు చేసుకున్న చందానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ళ కారాగార శిక్ష, రూ.6000 జరిమానా



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్.బి.నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, లైంగిక దాడికి ప్రయత్నించిన నిందితుడికి రంగారెడ్డి జిల్లా కోర్టు శుక్రవారం మూడేళ్ల జైలు శిక్షతో పాటు ఆరువేల జరిమానా నిధించింది. ఎల్బీనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ నగర్ కి చెందిన బుష్పాక ఆంజనేయులు ఎల్.బి.నగర్ పోలీస్ స్టేషన్ లో అత్యాచారం, పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్లోని ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి నిందితుడిని శుక్రవారం దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి మూడేళ్ళ కఠిన కారాగార శిక్ష, రూ. 6,000 జరిమానా విధించినట్లు తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగుల కార్తీకమాస వనభోజనాలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ఆర్టీసీ డిపో ఉద్యోగులకు శుక్రవారం కార్తీక మాస వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా హయత్నగర్ 1 డిపో మేనేజర్ విజయ్ మాట్లాడుతూ పవిత్ర కార్తీకమాసంలో ఉద్యోగులకు, వారి జీవిత భాగస్వాములకు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో శుభప్రదం అని అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసరం హయత్నగర్ 1 డిపోలో ఏర్పాటు చేసిన కార్తీకమాసం వనభోజనాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపో మేనేజర్ విజయ్ తో పాటు 400 మంది ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు, వారి కుటుంబ సబ్యలకు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో.సహాయ మేనేజర్లు విజయకుమారి, సత్తయ్య, శ్రీనివాస్, మైస. నరేష్, లక్ష్మణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ,జన్యఫౌండేషన్,గ్లాండ్ ఫార్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్,మాథ్స్,రంగోలి కాంపిటేషన్ ఎగ్జిబిషన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విజ్ఞానాన్నిమెరుగు పరిచేందుకు ఇలాంటి కాంపిటేషన్ ఎగ్జిబిషన్ ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు జానకికుమారి,మాధవి,కృష్ణమూర్తి,పద్మ, కవిత,దేవి ,శ్రీలక్ష్మి, అనిత,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగీత దర్శకుడు

## సాలూరి కోటికి ఘంటసాల అవార్డు ప్రదానం..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : సాలూరి కోటి( ప్రముఖ సంగీత దర్శకులు )ఘంటసాల అవార్డును ప్రదానం చేసారు.శ్రీవాసవి ఆర్ట్స్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కే.రోశయ్య సంస్మరణలో పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి ని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.కోలేటి దామోదర్ (తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ ఛైర్మెన్)సభాధ్యక్షత వహించారు.సీల్‌వెల్ కార్పొరేషణ్ సీఎండీ బండారు సుబ్బారావు,ఏవీయం రావు, కలగా కృష్ణమోహన్,జీవీఎన్ ఆర్ ఎస్ఎస్ఎస్ వరప్రసాద్ ,మడిపడిగె రాజు అతిథులుగా హాజరయ్యారు.గాయనీ గాయకులు-డీఏమిత్ర,సి.రమణ,సురేఖామూర్తి, సౌజన్యలు ఘంటసాల గానామృతం శీర్షికన సినీగీతాలను ఆలపించారు.ప్రసాద్,పీఎంకే గాంధీ పాల్గొన్నారు.శాసన సభస్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శాసనసభస్పీకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని వాసవి ఆర్ట్స్ ముక్కంటేశ్వర రావు నిర్వహించారు.

# ప్రజలకు ఇబ్బంది కలిగితే సహించేది లేదు



## దుకాణ యజమానులకు కార్పొరేటర్ ధర్పల్లి వార్నింగ్

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : లింగోజిగూడ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలలో సమస్యలను పరిష్కరించనున్నట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు డివిజన్ పరిధిలోని మస్జిద్ గల్లి లో బుధవారం పర్యటించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సి సి రోడ్డు నిర్మాణ పనులను జలమండలి ఏఈ పవిత్రతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పైపుల కన్నా పెద్దవి 8 ఇంచులు పైపులు వేయించి డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టిన తర్వాత సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు . వ్యాపారులు వాహనదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా తమ దుకాణ సముదాయాల ముందు సామాన్లు బయటపెట్టకుండా పైన పెట్టుకోవాలని కోరారు. వాహనదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్డుపై సామాను పెడితే వాటిని తొలగించనున్నట్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఎల్బీనగర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు మంజూరు చేయించి సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు లింగోజిగూడ డివిజన్ ను సమస్య లేని డివిజన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు ప్రతి కాలనీలో చెత్తను రోడ్లపై వేయకుండా జిహెచ్ఎంసి ఆటోలకు అందించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో కాలనీ ప్రజలు పలుసం శ్రీధర్ గౌడ్, జీవన్ రెడ్డి, రాములు గౌడ్, రాఘులు, కృష్ణ, నాయకులు ప్రవీణ్ రెడ్డి, రోహిత్ రెడ్డి, నరేందర్ పాలుగోన్నారు.

# అతి పెద్ద కార్పొరేట్ రీడింగ్ రూమ్‌ను ప్రారంభించిన క్యాబిన్ మేట్

- ప్రారంభించిన అదనపు డీజీ పి మహేష్ ఎం భగత్, ఐపీఎస్
- హైదరాబాదులో 17వ కేంద్రం, దేశవ్యాప్తంగా 27వ కేంద్రం
- విద్యార్థులు, ఉద్యోగులకు 24/7 వర్క్ స్పేస్
- మొబైల్ యాప్ ఆధారిత బుకింగ్‌తో ఆధునిక సదుపాయాలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారతదేశంలోని మొదటి , అతిపెద్ద కార్పొరేటర్ రీడింగ్ రూమ్ మరియు కమ్యూనిటీస్ మేనేజ్మెంట్ సంస్థ అయిన క్యాబినెట్, తన 27వ శాఖను కింగ్ కోఠి లోని కంచన్ జంగా కాంప్లెక్స్ లో శుక్రవారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు డీజీపీ మహేష్ ఎం. భగవత్, ఐపీఎస్ హాజరై క్యాబిన్ మేట్ వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్లు సురేష్ కట్ట , సిషిర్ కుమార్ అప్పికట్ల, కామినేని హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శశిధర్ కామినేని లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, ఇంటి నుండి పనిచేసే ఉద్యోగులు, రచయితలు, వ్యాపారులు మరియు బిజినెస్ అనలిస్టులకు క్యాబిన్మెట్ చక్కగా ఉపయోగపడుతుందన్నారు. ప్రశాంత వాతావరణం లో అవసరాలకు సరిపడా స్థలం ఉన్నదని తెలిపారు. ఈ శాఖతో హైదరాబాదులో 17వ కేంద్రం, దేశంలో 27వ కేంద్రాన్ని ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. మొబైల్ యాప్ ఆధారిత బుకింగ్ తో ఆధునిక సదుపాయాలు కలిగి ఉన్నదని చెప్పారు. క్యాబిన్మెట్ మంచి ఇన్నోవేటివ్ ప్రాజెక్టుగా నిలుస్తుందనే ఆశాభావాన్ని అదనపు డీజీపీ వ్యక్తపరిచారు.



అనంతరం డైరెక్టర్లు మాట్లాడుతూ.. నగరంలోని మాదాపూర్, కొండాపూర్ ,కెపిహెచ్బి, సికింద్రాబాద్, వనస్థలిపురం ,కొత్తపేట, ఆల్వాల్ ,సుచిత్ర, ఈసీఐఎల్, మణికొండ, వివేకానంద నగర్, మరియు మియాపూర్ లలో తమ బ్రాంచ్ లు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులకు సరైన వాతావరణాన్ని కల్పిస్తూ వారి విజయంలో కీలకపాత్రగా నిలుస్తామని వారు చెప్పారు. తమ క్యాబిన్ మేట్ శాఖ ను కాంచన్ జంగా కాంప్లెక్స్ లోని రెండో అంతస్తులో ప్రారంభించినట్లు తెలిపారు. అవసర నిమిత్తం క్యాంటీన్ కూడా ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.

# కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది..

## కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కెసిఆర్ త్యాగాల ఫలం తెలంగాణ... కెసిఆర్ ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దగ్గర డివిజన్ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు, స్వామి గౌడ్, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ కెసిఆర్ తెగింపు వల్ల తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు కేసీఆర్ ప్రజల గుండెల్లో కొలువై ఉంటారు అని అన్నారు. కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని అన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించిన రోజు అని చెప్పారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భమన్నారు. కేసీఆర్ త్యాగాల ఫలం తెలంగాణ, కేసీఆర్ ఉద్యమ ఫలితం తెలంగాణ అని వెల్లడించారు.

## మౌలాలిలో కార్పొరేటర్, బీజేపీ నేతలు ముందస్తు అరెస్ట్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇచ్చిన ఛలో హైదరాబాద్ పిలుపు మేరకు మౌలాలి నుండి బయలుదేరిన స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్, బీజేపీ సీనియర్ నేత చంద్రశేఖర్ యాదవ్ లను పోలీసులు వారి నివాసం వద్ద ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని గురుకులాల పరిస్థితి మరింత అధ్వానంగా తయారైనా, రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆమె విమర్శించారు. ప్రభుత్వ హాస్టల్లో భోజనంలో పురుగులు రావడం, ఆ నాసిరకం భోజనం తిన్న పిల్లలు అస్వస్థతకు గురి కావడం పట్ల భారతీయ జనతాపార్టీ విచారం వ్యక్తం చేస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పెరిగి పోతున్నా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆమె విమర్శించారు. ఈ ఘటనను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందించి, శాంతియుత ప్రదర్శనకు వెళుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడం శోచనీయమని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అన్నారు.

# కార్తీక వేడుక...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ విద్యా శక్తి పీఠం వ్యవస్థాపకులు శ్రీ నారాయణం చక్రవర్తి శర్మ సంకల్పంతో జగద్గురువుల ఆశీస్సులతో ఆ మహేశ్వరుని అనుగ్రహంతో శ్రీ విద్యా శక్తి పీఠం, ఆర్ కె పురం, అల్కాపురి, హైదరాబాద్‌లో కార్తీకమాస పర్వ దినాన్ని పురస్కరించుకొని కార్తీకమాస రుద్ర యాగ మహోత్సవంలో భాగంగా వేద పండితులచే గురువారం రోజు పీఠంలో మహర్యసపూర్వక రుద్రాభిషేకం, అన్నాభిషేకం" కార్యక్రమాలు శ్రీవిద్యా శక్తి పీఠ వ్యవస్థాసకులు నారాయణం చక్రవర్తి శర్మ పర్యవేక్షణలో వైదిక ఆచార్యులుగా శనగల ఫణి శర్మ చే నిర్వహించదమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వజ్జ సుధాకర్ శర్మ, ఉప్పల అనిల్ కుమార్ అరుణ దంపతులు, హరిహర రుద్ర వీణ చైర్మన్ బాల సుబ్రహ్మణ్య శర్మ రాయప్రోలు రాఘవ శర్మ , వినోద్ గౌడ్ దంపతులు, క్రాంతి కిరణ్ దంపతులు, భవిత తమ్మ, కొణికి రాఘవేంద్ర శర్మ, నాగార్జున శర్మ, రజని, యాంకర్ శిల్పికా, సాయికిరణ్ శర్మ, తేజ, రాకేష్, సురేష్, లలిత, విజయ్ దుర్గ, మంజుల, శైలజ, లక్ష్మీ కళ్యాణి, యమిజాల సుధ, సప్తపర్ణి గోశాల ప్రకాష్, శివ మరియు భక్త మహాశయుల సహకారంతో ఘనంగా నిర్ణయించడమైనది.

## సెలూన్‌ని ప్రారంభించిన డైనమిక్ హీరో విష్ణు మంచు, విరానికా మంచు




హైదరాబాద్, మేజర్ న్యూస్ : డైనమిక్ స్టార్ హీరో విష్ణు మంచు, విరానికా మంచు వారి వ్యక్తిగత హెయిర్ స్టైలిస్ట్ మహేష్ టొయో యునిసెక్స్ సెలూన్‌ను శుక్రవారం (నవంబర్ 29) నాడు బంజారాహిల్స్‌లో ప్రారంభించారు. లాంచ్ స్పాట్‌లో ముఖ్య అతిథుల సమక్షంలో ఈ ప్రారంభోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హీరో విష్ణు మంచు మాట్లాడుతూ.. 'నేను స్టోర్స్ ఓపెనింగ్స్‌కు చాలా అరుదుగా వెళ్తుంటాను. మహేష్ నా పర్సనల్ హెయిర్‌స్టైలిస్ట్. అతను చాలా టాలెంటెడ్ పర్సన్. 5 సంవత్సరాల క్రితం పర్మనెంట్ పర్సనల్ హెయిర్‌స్టైలిస్ట్ కోసం వెతుకుతున్నప్పుడు నాకు ఈయన తారసపడ్డాడు. మహేష్ ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాడు. అతను ఇందులో ఇంకా ఎక్కువగా మెళుకువలు నేర్చు కోవాలని దుబాయ్, యూరప్‌కు పంపాను. కన్నప్ప చిత్రానికి కూడా స్టైలిస్ట్‌గా పని చేశాడు. ఇప్పుడు ఇలా కొత్తగా సెలూన్ ప్రారంభించడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

## అందరిని ఎంతో ఆలరించిన జ్యోతిరావు ఫూలే-సావిత్రిబాయిల సామాజిక నాట్య రూపకం

### వేదం ఆర్ట్స్ అసోసియేషన్ వసుమతి యాదవ్ శిష్య బృందం ప్రదర్శించిన నృత్యం ఆమోఘం.... అద్భుతం.









సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అమోఘం.... ఎంతో అద్భుతం....మహాత్మా జ్యోతిరావు ఫూలే-సావిత్రిబాయిల జీవిత చరిత్రకు సంబంధించిన "సామాజీక నృత్య నాటక రూపకం" సభికులందరిని ఎంతో ఆకట్టుకుంది. వేదం ఆర్ట్స్అకాడమీ పి.హెచ్.డి. స్కాలర్-క్లాసికల్ మాస్టర్ వి. వసుమతి యాదవ్కు చెందిన శిష్య బృందం నాట్య కళాకారులు ప్రదర్శించిన నృత్యం చూపరులందరిని ఎంతో మంతముగ్ధుల్ని చేసింది. మహాత్మా జ్యోతిరావు బాపూ ఫూలే వర్థంతిని పురస్కరించుకుని వేదం ఆర్ట్స్ అసోసియేషన్,తెలంగాణ భాషా సాంస్కృతిక శాక సౌజన్యంతో మహాత్మా జ్యోతిరావు బాపూ ఫూలే వర్థంతి సందర్భంగా "మహాత్మా" అనే పేరుతో కీర్తిశేషులు వడ్డేపల్లి కృష్ణగారు రచించిన నృత్య రూపకాన్ని గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అంబేద్కర్ ఆడిటోరియంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పి.హెచ్.డి. డ్యాన్స్ స్కాలర్,ఆల్ ఇండియా ఓ.బి.సి.స్టూడెంట్ అసోసియేషన్ నేషనల్ సెక్రెటరి వసుమతి యాదవ్ శిష్య బృందంచే ప్రదర్శించిన నృత్య రూపక నాటకం ప్రేక్షకులను ఎంతో ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొ. నాగమణి, ఓ.బి.సి. రాజకీయ నేత బేరి రాంచందర్ యాదవ్లు విచ్చేసి, ప్రత్యేకంగా మహాత్మా జ్యోతిరావు బాపూ ఫూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు బాపూ ఫూలే,సావిత్రిబాయిల వేషాధారణలో శిష్య బృందం ప్రదర్శించిన నాటకం అందరిని ఎంతో ఆకట్టుకుందని,అందుకు వేదం ఆర్ట్స్ అసోయేషన్ బృందానికి ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు వారు చెప్పారు. నేటి కాలంలోకూడ దేశ భక్తులకు సంబంధించిన జీవిత చరిత్రను ప్రజలకు కళ్ళకు కట్టినట్లు నృత్య నాటకాన్ని ప్రదర్శించడం వల్ల,ప్రజలకు మరింత దగ్గరకు చేరేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ప్రత్యేకంగా వేదం ఆర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధి అయిన వసుమతి యాదవ్ను ప్రత్యేకంగా ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

## భూముల రక్షణకు పోరు.. నిరసనల హోరు

### 71వ రోజుకు చేరిన అంబేద్కర్ వర్సిటీ ఉద్యోగుల నిరసనలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ స్థలాన్ని జవహర్ లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జె.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ) కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు డిమాండ్ చేస్తూ నిరసనను కొనసాగించారు. గత 71 రోజులుగా జేఏసీ సభ్యులు, ఉద్యోగులు ప్రభుత్వ లేఖ కు వ్యతిరేకంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో పరిపాలన భవనం ముందు బైఠాయించి, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనల హోరు కొనసాగించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేవరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఛైర్పర్సన్ ప్రొ. పల్లవీ కాబడే, కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, జేఏసీ నేతలు డా. రంబిందర్నాథ్ సోలమన్, డా.యకేశ్ దైద, డా.ఉదయిని, డి. వసంత్ రావు,డా.కిషోర్, డా.రాఘువేంద్ర, డా. అంబేద్కర్,డా.రజిత, పాండు, రాములు, అధ్యాపక ; అధ్యాపకేతర ఉద్యోగులు, అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ అసోసియేషన్; టైం స్కేల్, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఘనంగా షేఖ్ షాజహాన్ జన్మదిన వేడుకలు

### అభినందనలు తెలిపిన మిత్రులు



హైదరాబాద్, మేజర్న్యూస్ : భారతీయ జనతా పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేఖ్ షాజహాన్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా షేఖ్ షాజహాన్ బర్త్డే కేక్ ను కట్ చేసి ముందుగా ఆయన సతీమణికి తినిపించగా ఆయన సతీమణి షేఖ్ షాజహాన్ కు తినిపించారు. ఈ సందర్భంగా ప్రముఖులు షేఖ్ షాజహాన్ కు పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు షేఖ్ షాజహాన్ గురించి మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం సామాజిక ఉద్యమాలలో పాల్గొని మెరుగైన సమాజం కోసం పరితపించే నాయకుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులకు షేఖ్ షాజహాన్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎల్ఐసి సౌత్ సెంట్రల్ జోన్ నాయకులు, సురేష్ ఎల్ఐసి డివిజనల్ లీడర్స్ రేపాల శ్రీనివాస్, శ్రీధర్ బాబు, బ్రాంచ్ ప్రెసిడెంట్ మధు, సెక్రటరీ అప్పారావు, ట్రెజరర్ లక్ష్మయ్య, బాపిరాజు, ప్రసాద్, అడబాల సత్యనారాయణ, మల్యాద్రి, ఓన్ రిసార్ట్స్ ఇన్ ఫ్రా ఎండి సుబ్రహ్మణ్యం నాయుడు, నరేంద్ర, పారిశ్రామికవేత్త లక్ష్మి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్ఐసి డెవలప్మెంట్ అధికారి నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి




మల్కాజిగిరి,మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఎన్ బీ హెచ్ కాలనీలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, ఏఈ సత్యలక్ష్మి తో కలిసి పర్యటించారు. ఈ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్ పనులను ఆమె పరిశీలించా రు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ..ఈ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ప్రజలకు ఎటు వంటి ఇబ్బం దులు తలెత్తకుండా, సాధ్యమైనంత త్వరగా రోడ్డు నిర్మాణం పూర్తి చేసి వారికి అందుబాటు లోకి తీసుకుని రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వెంకటేష్, కాలనీ ప్రెసిడెంట్ విజయ్ , బీజేపీ నాయకురాళ్ళు జ్యోతిర్మయి, హీరా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెయింట్ ఫ్రాన్సిస్ వార్షికోత్సవం





అల్లాపూర్, మేజర్ న్యూస్ : సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్ ఆధర్యంలో శుక్రవారం ప్రతిభ, సృజనాత్మకత మరియు వైవిధ్యంతో వార్షిక ఫెస్ట్ యువఫ్లేర్ ఘనంగా నిర్యహించారు. ఈ ఇవెంట్ను ప్రఖ్యాత భారతీయ రాపర్, పాటల రచయిత మరియు నటుడు, రోల్ రిడాగా ప్రసిద్ధి చెందిన మిస్టర్ రాహుల్ కుమార్ వేల్పుల ప్రారంభించారు.విద్యార్థి సంఘాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో, రోల్ రైడా తన ర్యాప్ పాల్గొన్నారు. ఆటా పాటలతో హిట్ ట్రాక్ల ప్రత్యక్ష ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేసారు.యువఫ్లేర్ జెండాను రోల్ రైడా, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా జోసేఫ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ షిర్లీ, ఈవెంట్ కోఆర్డినేటర్లు శ్రీమతి మినీ ఫెర్నాండెజ్, ఇందు భార్గవి ఆవిష్కరించడం ప్రారంభోత్సవ వేడుకలో హైలైట్గా నిలిచింది. కళాశాల గాయక బృాఎందం అందరిని అల్లరించిది.ఈ సందర్భంగా రోల్ రైడా మాట్లాడుతూ, విద్యార్థులు ఓటమినైనా మనోబలం తో ఎదురుకోవాలని, ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ కృాఎతజ్ఞతతో ఉండాలని, వారు ఎల్లప్పుడూ విద్యార్థుల శ్రేయస్సును కోరుకుంటున్నారని ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా జోసేఫ్ డిక్లరేషన్తో అధికారికంగా ఫెస్ట్ ప్రారంభమైంది. అనంతరం సాంస్కృాఎతిక కార్యక్రమాలు మరియు పోటీలు జరిగాయి. బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కామికాన్, ఫ్యూజన్ డ్యాన్స్ కాంపిటీషన్, యువ ఐడల్ వంటి పలు పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పండుగ స్ఫూర్తికి జోడిస్తూ, ఫుడ్ కార్ట్లు మరియు క్రియేటివ్ క్రాఫ్ట్ డిస్ప్లేలతో కూడిన శక్ స్టాల్స్ హాజరైన వారికి సజీవ అనుభవాన్ని అందించాయి, విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు ప్రదానం చేసారు. ఈ వేడుకలకు జంట నగరాల నుండి దాదాపు 200 విద్యార్థులు ఫెస్ట్ లో పాల్గొన్నారు.






అభినందనః గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెలను తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్పర్సన్గా నియమించడం పట్ల తెలంగాణ సాంస్కృతికశాఖ డైరెక్టర్ డా.మామిడి హరికృష్ణ, శాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు. వెన్నెలను కలసి భినందించారు. **-ముషీరాబాద్/రవీంద్రభారతిమేజర్న్యూస్**

# హైటెక్స్‌లో ముగిసిన పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ వేడుకలు

## కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హైదరాబాద్ హైటెక్స్ లో నిర్వహించిన ఈ ప్రదర్శన కోసం మన దేశం నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి కూడా ఇక్కడికి రావడం గొప్ప విషయంగా నేను భావిస్తున్నాను అని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ హైటెక్స్ లో నిర్వహించిన పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ ముగింపు వేడుకలకు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పౌల్ట్రీ ఇండస్ట్రీ అనేది భారతదేశంలో అతి ముఖ్యమైన అంశంగా మారింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ చదువు లేకపోయినా ఈ వ్యాపారం చేయాలని ఉత్సాహం చూపిస్తారు. ఇలాంటి వ్యాపారానికి అవసరమైన ప్రతి విషయాన్ని కూడా ఇక్కడ చూపించడం జరిగింది. ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీనీ తీసుకొస్తూ ప్రజలకి అందుబాటు లో మాంసము, గుడ్లు తీసుకొచ్చే విధంగా ఈ పౌల్ట్రీ ఎక్స్ పో యాజమాన్యం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయం ధన్యవాదాలు తెలిపారు. త్రిపుర నుంచి గవర్నమెంట్ రెప్రజెంటేటివ్ గా వచ్చాను అక్కడ వాతవరణం సానుకూలంగా వుంటుంది, పౌల్ట్రీ ఇండస్ట్రీ త్రిపుర లో ఏర్పాటు చేసినట్లయితే తగిన సహాయ సౌకర్యాలు మా గవర్నమెంట్ తరుపున మేము చేస్తాం అన్నారు. ప్రత్యేకించి పౌల్ట్రీ సామ్రాజ్యంలో ఎన్ని దేశాలతో పోల్చిన దేశం పౌల్ట్రీ రంగంలో అగ్ర స్థానంలో వుంది అన్నారు, సామాన్య ప్రజలకు కూడా అర్థం అయ్యేలా ఈ ప్రదర్శన దోహద పడుతుంది అని నేను నమ్ముతున్నాను. ప్రతి ఒక్కరూ కూడా తమ తమ వ్యాపారాల్లో ముందుకు వెళ్ళడానికి ఈ ప్రదర్శన గొప్పగా ఉపయోగపడుతుంది అన్నారు.

పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో.. ఐపీఈఎంఏ నిర్వహించిన16వ విడత పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో %-% 2024.. విజ్ఞానం,ఆవిష్కరణలను పంచుకోవ డానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులను ఒక్క చోటకి చేర్చడం ద్వారా పౌల్ట్రీ నిపుణులకు ఒక ప్రధాన కేంద్రంగా మార్చి, పౌల్ట్రీ సైన్స్, ఫీడ్ ఎక్విప్‌మెంట్, బ్రీడింగ్ టెక్నాలజీస్, యానిమల్ హెల్త్ సొల్యూషన్స్,పోషకాల పరిశోధనలో అత్యంత అధునాతన మార్పులకు ప్రదర్శనగా ఉపయోగపడుతుంది. అవగాహన, ఆవిష్కరణల ద్వారా పౌల్ట్రీ పరిశ్రమను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తూనే.. పౌల్ట్రీ నిర్వహణ, ఉత్పత్తిలో ఉత్తమ ప్రమాణాలు ,వినూత్న ధోరణులను అన్వేషించడానికి ఒక ప్రధాన వేదికగా నాలెడ్జ్ డే టెక్నికల్ సెమినార్ నిలుస్తుంది.

పరిశ్రమ నిపుణులను ఆహ్వానించింది..పౌల్ట్రీ ఇండియా ఎక్స్పోకు ఎక్జిక్యూటివ్ అడ్వైజరీ కమిటీ ఎనలేని మద్దతు. ఈ ఎక్స్ పో ను విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పాలసీ రూపకర్తలు పౌల్ట్రీ రంగంలోని పరిశ్రమల వారు, విద్యావేత్తలు కలిసిన ఎగ్జిక్యూటివ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు. ఇండియన్ పౌల్ట్రీ ఎగ్జిబిషన్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రముఖులతో కలిసి నూతన ఆలోచనలతో.. పోల్ట్రీ ఇండియా ఎక్స్ పో లను ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహించడం లో కృషి చేస్తున్నారు. 2024 లో 16వ ఎడిషన్ ఎక్స్ పో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఉంటుంది. ఇది ఈఏసి వారి నిరంతర మద్దతు, కృషి ఫలితంగా సాధ్యమైంది. హైదరాబాద్‌లో నవంబర్ 27 నుండి 29, వరకు జరిగే 16వ విడత పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో... పౌల్ట్రీ పరిశ్రమను ముందుకు నడిపించే ఆవిష్కరణలు, వినూత్న మార్పులతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిధులు మంజూరు చేయిస్తా- పనులు పూర్తి చేయండి

### -కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పద్మావతి కాలనీలో రెండు సంవత్సరాల క్రితం మంజూరు అయినా పనులు వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ఆదేశించారు. గురువారం జిహెచ్‌ఎంసి ఏఈ మల్లికార్జున గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పల్లం శ్రీనివాసులు ,కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి కాలనీలో పర్యటించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గతంలో మంజూరైన రోడ్డు నిర్మాణ పనులను నేటికీ చేపట్టలేదని వెంటనే అట్టి పనులు పూర్తి చేయించాలని కాలనీవాసులు కార్పొరేటర్ ను కోరారు .అట్టి పనులకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తామని, వెంటనే పనులు ప్రారంభించాలని ఏ ఈ మల్లికార్జున గౌడ్ సంబంధిత కాంట్రాక్టర్ను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గతంలో మంజూరై నిధులు లేక నిలిచిపోయిన పనులన్నిటిని ఒక్కొక్కటిగా చేపడుతున్నట్లు తెలిపారు..కాలనీలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తేవాలని సూచించారు.

# పేదల కోసం నిరంతర కృషి - కార్పోరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును సివి అనిల్ కుమార్ కు అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీకి చెందిన సి వి అనిల్ కుమార్ గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన తర్వాత ఆర్థిక పరిస్థితుల కారణంగా తనను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం చేయాలని కోరగా వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును గురువారం అందజేసినట్టు తెలిపారు ముఖ్య మంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు ఎల్బీ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్య క్రమంలో భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాము, పలుసం శ్రీధర్ గౌడ్,కందికంటి శ్రీధర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని తెలియజేయాలి : ఎర్రబెల్లి సతీష్ రావు

### దీక్ష దివాస్ కు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన రోజు దీక్షా దివస్ అని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షకు పూనుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు దీక్ష దివాస్ గండి మైసమ్మ బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయనికి ఆల్విన్ డివిజన్ నుంచి సతీష్ రావు ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చింది గాంధీ మహాత్ముడు అయితే..మన తెలంగాణకు స్వాతంత్రాన్ని తెచ్చింది తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న ఆకాంక్షలను మలిదశ ఉద్యమంలో రగిలించిన మహాశక్తిగా కేసీఆర్ నిలిచారన్నారు. నీళ్ళు, నిధులు, ఉద్యోగాల్లో జరిగిన దగాను చెప్పటమే గాక, తెలంగాణ ఆటపాట మాటలను ఎంత నిర్లక్ష్యం చేశారో కేసీఆర్ ఉద్యమ సమయంలో ప్రజల కళ్ళకు కట్టినట్టు చూపించారని తెలిపారు.

# ఆరోగ్యంపై విద్యార్థులకు డాబర్ అవగాహన కార్యక్రమం



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని కాపాడాలనే నిబద్ధతతో డాబర్ చ్యవన్‌ప్రాష్ దేశ వ్యాప్తంగా నిరుపేద పిల్లల ఆరోగ్యమే లక్ష్యంగా మెగా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ ఎంఆర్.అమిత్ గార్గ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ... శీతాకాలంలో తక్కువ రోగనిరోధక శక్తి కారణంగా సంభవించే జలుబు, దగ్గు, శ్వాసకోశ , ఇతర సమస్యలతో పాటు ప్రాథమిక పరిశుభ్రత, పౌష్టికాహారం ద్వారా వారి రోగనిరోధక శక్తిని పెంచే మార్గాలపై కూడా పిల్లలకు అవగాహన కల్పించామన్నారు. టీఎంఆర్ జూనియర్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 250కి పైగా పిల్లలతో ప్రత్యేక సెషన్‌తో ఈ డ్రైవ్‌ను నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

# ‘దీక్ష దివస్’ కార్యక్రమానికి దుండిగల్ తరలిన బీఆర్ ఎస్ శ్రేణులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం దుండిగల్ లో నిర్వహించిన ‘దీక్ష దివస్’ కార్యక్రమానికి గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆధ్వర్యంలో సాయి నగర్ చౌరస్తా నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు జై తెలం గాణ... జై కేసీఆర్ అంటూ బిగ్గరగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా తరలి వెళ్లారు.

# బిజెపి నాయకులు ముందస్తు అరెస్ట్...



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: గురుకుల పాఠశాలలో కల్తీ ఆహారం కారణంగా పిల్లలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ శుక్రవారం బిజెపి మల్కాజిగిరి అసెంబ్లీ నాయకుల ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని బీసీ భవన్ లో మెమోరాండం ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమా నికి వెళుతున్న బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, రామకృష్ణ, గణ, భరత్,పెంటయ్యలను మల్కాజిగిరి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శాంతియుతంగా తరలి వెళుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేసి మల్కాజిగిరి స్టేషన్ కు తరలించడం అన్యాయమని ఈ సందర్భంగా బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, రామకృష్ణలు పేర్కొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ దీక్షా దివస్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కలను సాకారం చేసిన గొప్ప నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం బేగంపేటలోని పాటిగడ్డ నుండి తెలంగాణ భవన్ వరకు సాగే భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. పాటిగడ్డ నుండి తెలంగాణ భవన్ సమీపంలోని బసవతారకం కేన్సర్ హాస్పిటల్ వరకు సుమారు 5 కిలో మీటర్ల దూరం ఎమ్మెల్యే తలసాని బైక్ నడిపి ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ 2001 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీని స్థాపించి రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ నాటి పాలకులు స్పందించకపోవడంతో తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో 2009 సంవత్సరంలో కరీంనగర్ జిల్లాలో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని పేర్కొన్నారు. ఈ ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పిందని అన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలు, పోరాటాలకు అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు పూర్తి మద్దతు తెలిపారని అన్నారు. ఎన్నో సంవత్సరాల కల తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి కేసీఆర్ చరిత్రలో గొప్ప నాయకుడిగా నిలిచారని అన్నారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 15 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో దీక్షా దివస్ వేడుకలను జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో రాష్ట్ర యువ నాయకులు తలసాని సాయికిరణ్ యాదవ్, సనత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, సనత్‌నగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, నాయకులు మీర్జా ఖలీల్ బేగ్, సురేశ్‌గౌడ్, టెంట్ హౌస్ శేఖర్, అఖిల్, అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, అమీర్‌పేట్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హనుమంతరావు, బిఆర్ఎస్ డివిజన్ సెక్రటరీ సంతోష్, నాయకులు స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, మహేశ్, ప్రవీణ్‌రెడ్డి, రత్నాకర్, అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, ఆకుల హరికృష్ణ, గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, వివిధ డివిజన్లకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చందానగర్ శంకర్ నగర్‌లో విషాదం

### భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య



చందానగర్,మేజర్ న్యూస్ : భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్ నగర్ లో చోటుచేసుకుంది . ఈ ఘటనకు సంబంధించి ఆమె సోదరుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్రవంతి (35) భర్త నర్సింగ్ రావుతో కలిసి చం దానగర్ పరిధిలోని శంకర్ నగర్ లో నివాసం ఉంటుంది. గత కొన్నాళ్లుగా ఆమె భర్త నర్సింగరావు వేధింపులకు పాల్పడుతున్నాడు. దీంతో మనస్తాపానికి గురైన స్రవంతి గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయం లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు ముందు ఆమె సోదరుడు సుధీర్ కి ఫోన్ చేసింది.అతను డ్రైవింగ్ లో ఉండడంతో స్రవంతి కాల్ ను లిఫ్ట్ చేయలేదు. అనంతరం సుధీర్ తిరిగి మూడు సార్లు కాల్ చేసిన లిఫ్ట్ చేయలేదు. అయితే అప్పటికే స్రవంతి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందడంతో సుధీర్ ఘటనా స్థలానికి చేరుకుని తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. తన బావ నర్సింగ్ రావు వేధింపులు తాళలేక తన సోదరి ఆత్మహత్యకు పాల్పడినట్లు సుధీర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనా స్థలానికి చేరుకున్న చందానగర్ పోలీసులు మృఎతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు స్రవంతి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న చందానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## దీక్షా దివాస్ లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..తెలంగాణ స్వరాష్ట్ర సాధన సమరంలో మలుపు తిప్పిన దీక్షా దివాస్ ఆమరణ నిరాహార దీక్ష పూర్తయి 15సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కుతుల్బాపూర్ మేడ్చల్ గండి మైసమ్మ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,పన్నాల దేవేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,గుండారపు శ్రీనివాస్ రెడ్డి,గోళ్లూరి అంజయ్య,పార్టీ సీనియర్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి ,వివిధ డివిజన్ల అధ్యక్ష,కార్యదర్శులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యావ్యాప్తికి విశేష కృషి

- సేల్స్ ఫోర్స్ ఇండియా మల్టీ నేషనల్ కంపెనీ ఆర్థిక సహకారం
- భగవాన్ స్వచ్ఛంద సంస్థ అధినేత పి ఎస్ ఆర్ కె భగవాన్ దాతృత్వం
- పాఠశాల అదనపు గది నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయం
- పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్: విద్యావ్యక్తికి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేవారు ముందుకు రావడం అభినందనీయమని పిఏసి చైర్మన్ హారికపూడి గాంధీ అన్నారు. శుక్రవారం సేల్స్ ఫోర్స్ ఇండియా మల్టీ నేషనల్ కంపెనీ ఆధ్వర్యం లో జిల్లా పరిషత్తు హై స్కూల్ వెంకటేశ్వర నగర్ కాలనీలో 10 లక్షల (సి ఎస్ ఆర్) రూపాయల వ్యయంతో అదనవు తరగతి గది నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ప్రధాన భూమిక పోషించిన పీ.ఎస్.ఆర్.కే. భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పీ.ఎస్.ఆర్.కే. భగవాన్ అభినందనీయులని కొనియా డారు. విద్యా వ్యాప్తికి ముందుకు వచ్చిన సేల్స్ ఫోర్స్ ఇండియా మల్టీనేషనల్ కంపెనీ ప్రతినిధులను పీఏసీ చైర్మన్ అరికెపడి గాంధీ అభినందించారు. వెంకటే శ్వర నగర్ ప్రభుత్వ పాఠశాలలో 750 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తు న్నారని అదనవు గది నిర్మాణమూలంగా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగప డుతుందని అన్నారు. ఒక్కో విడత 25 లక్షల చొప్పున 50 లక్షల కార్పొరేట్ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ సినోపిసెస్ మల్టి నేషన్ కంపెనీ ప్రతినిధులతో టిఎస్ఆర్టి భగవాన్ పాఠశాలకు ఇప్పించేందుకు ఒప్పించారు.అదేవిధంగా భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధి నేత పి.ఎస్. ఆర్.కే భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలకు అవసరమైన లాప్ టాప్ లు, సోలార్, టాబ్లెట్స్, ఫ్యాన్స్ తో పాటు ఇతర ఫర్ని చర్ సామాగ్రి ఏర్పాటు చేయించేందుకు ముందుకు వచ్చారు. కార్యక్ర మంలో భగవాన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత పి ఎస్ ఆర్ కే భగవాన్, సేల్స్ ఫోర్స్ ఇండి యా మల్టి నేషన్ కంపెనీ ఉపాధ్యక్షులు సందీప్ కంచర్ల, సీనియర్ డైరెక్టర్ శ్రీని వాస్ చీదేళ్ళ, డివిజన్ నాయకులు సంజీవరెడ్డి పాఠశాల హెడ్మాస్టర్ కిషన్ ఇతర ఉపాధ్యాయ బృాఎందం తోపాటు ఇబ్రహీం చక్రవర్తి వెంకట్ రావు, బాలాజీ, ఫణి, రాము రమేష్ భాస్కర్ రామకృాఎష్ణ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయశ్రీ అవార్డులు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః మదర్ ఫౌండేషన్,మెగాసిటీ నవ కళావేదిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో 'న్యాయశ్రీ'అవార్డులను ప్రదానం చేసారు.హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞశర్మ సభకు అధ్యక్షత వహించారు.సుమారు 25మంది న్యాయవాదులకు న్యాయశ్రీ అవార్డులను ప్రదానం చేసారు.డా.ఆనందమూర్తి, సముద్రాల సూర్యప్రసాద్,కంజర్ల ఈశ్వరాచారి,డీఎల్‌పాండు, యెర్రలచ్చన్న అతిథులుగా హాజరయ్యారు. అర్చనగుత్తి శిష్యబృందం ప్రదర్శించిన నాట్యం వినోదాన్ని అందించింది.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అంకెనపల్లి మల్లికార్జునరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు-రాఘవ, సాయినాథ్,ఆర్. సాయికుమార్‌లు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పోలీస్ ఉన్నత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పోలీస్ ఉన్నత అధికారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డిసెంబర్ 2న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బాచుపల్లి ప్రాంగణం భవన సముదాయం ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయం, పోలీస్ అధికారులతో ఏర్పాట్ల గురించి చర్చించారు. అనంతరం సభ స్థలం, పార్కింగ్ స్థలాన్ని మేయర్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎసిపి శ్రీనివాసరావు, సీఐ ఉపేందర్, తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు వెలుదండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు, ఇతర ముఖ్య అధికారులు, ఎన్ఎంసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యశోదా ఆసుపత్రిలో అందుబాటులో దేశంలోనే అరుదైనచికిత్స పల్మనరీ త్రోమ్బెక్టమి

## ఊపిరితిత్తుల స్ట్రోక్ ఎటాక్‌తో బాధపడుతున్న యువకున్ని కాపాడిన డాక్టర్ల బృందం




అల్వాల్,మేజర్ న్యూస్ : భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా "ఊపిరితిత్తుల" స్ట్రోక్ ఎటాక్ (పల్మనరీ ఎంబోలిజం)కు గురైన 20ఏళ్ల యువకునికి "పల్మనరీ థ్రోంబెక్టమీ" చికిత్సతో సరికొత్త జీవితాన్నిచ్చిన యశోద హాస్పిటల్స్ వైద్యులు. కరీంనగర్ జిల్లాకు చెందిన 20ఏళ్ల విద్యార్థికి ఇనారీ మెడికల్ డివైస్ తో "పల్మనరీ థ్రోంబెక్టమీ" చికిత్స విజయవంతంగా నిర్వహించిన డాక్టర్లు. తెలుగు రాష్ట్రాల వైద్య చరిత్రలో ఇప్పటికే ఎన్నో అత్యాధునిక వైద్య విధానాలను అందుబాటులోకి తెచ్చి ఎంతో మంది పేషెంట్ల ప్రాణాలను కాపాడిన యశోద హాస్పిటల్స్, ఇప్పుడు కరీంనగర్ జిల్లాకు చెందిన 20ఏళ్ల విద్యార్ది మాలి రిషికేష్ కు గుండె నుండి ఊపిరితిత్తులకు ఆక్సిజన్ లేని రక్తాన్ని తీసుకువెళ్లే రక్త నాళాలు "పల్మనరీ ఆర్టరీ" (పుపుస ధమనుల)లో ఏర్పడ్డ బ్లడ్ క్లాట్స్ వల్ల ఊపిరితిత్తులకు రక్తప్రవాహం ఆగిపోవడంతో "పల్మనరీ ఎంబోలిజం" ఏర్పడి తీవ్రమైన అస్వస్థతతో ప్రాణాపాయ స్థితిలో యశోద హాస్పిటల్ కు వచ్చిన రిషికేష్ కు భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ"తో బ్లడ్ క్లాట్స్ ని తొలగించి రిషికేష్ కి కొత్త జీవితాన్నిచ్చిన యశోద హాస్పిటల్స్ వైద్యులు.

ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి, మాట్లాడుతూ... పల్మనరీ ఎంబోలిజం (పి. ఈ.) అనేది గుండెపోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ లాంటిదే, పల్మనరీ ఎంబోలిజంలో సాధారణంగా కాళ్ల లోతైన సిరలలో ఏర్పడే బ్లడ్ క్లాట్స్(డీప్ వెయిన్ థ్రాంబోసిస్, (డి.వి. టి ) రక్తప్రవాహం ద్వారా ఊపిరితిత్తులకు ప్రయాణించి, ఊపిరితిత్తుల ధమని అడ్డుకుంటుంది. బ్లడ్ క్లాట్స్ ఊపిరితిత్తుల ధమనులను అడ్డుకోవడం వల్ల గుండె ఆగిపోవడం, పల్మనరీ ఇన్ఫార్క్షన్ (ఊపిరితిత్తుల స్ట్రోక్), గుండె వైఫల్యం, క్రానిక్ థ్రోంబోఎంబాలిక్ పల్మనరీ హైపర్‌టెన్షన్ (.సి. టి . ఈ.పి.హెచ్.), పల్మనరీ ఎంబోలిజం షాక్ వంటి తీవ్రమైన ప్రాణాపాయ పరిస్థితులకు దారితీయవచ్చు. సరిగ్గా రిషికేష్ విషయంలో ఇదే జరిగింది. యు.ఎస్. ఏ.,లో అభివృద్ధి చేసిన అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ" భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా యశోద హాస్పిటల్స్ లో అందుబాటులోకి తేవడం చాలా సంతోషంగా ఉందని, డాక్టర్. పవన్ గోరుకంటి, తెలిపారు.

యశోద హాస్పిటల్స్-సికింద్రాబాద్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్. సి. రఘు, మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లాకు చెందిన 20ఏళ్ల విద్యార్ది రిషికేష్ అక్టోబర్ 28న తీవ్రమైన ఛాతి నొప్పి, ఊపిరి తీసుకోలేని స్థితిలో అత్యంత విషమపరిస్థితిలో వచ్చిన రిషికేష్ ను అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ కి తరలించి పరీక్షలు చేసిన తరువాత రిషికేష్ తీవ్రమైన పల్మనరీ ఎంబోలిజంతో బాధపడుతున్నట్లు గుర్తించి అదే విషయాన్ని రిషికేష్ కుటుంబసభ్యులకు వివరించి, వారి ఆమోదంతో అత్యాధునిక "పల్మనరీ థ్రోంబెక్టమీ" నిర్వహించి రిషికేష్ ను ప్రాణాపాయస్థితి నుండి కాపాడడం జరిగింది. పల్మనరీ ఎంబోలిజం(పి. ఈ.,) యొక్క సాంప్రదాయిక చికిత్స, థ్రోంబోలిటిక్స్ అని పిలువబడే బ్లడ్ థిన్నింగ్ మెడికేషన్స్, రక్తం మరింత గడ్డకట్టడాన్ని నిరోధించడానికి, కొత్త గడ్డలు ఏర్పడకుండా నిరోధించడానికి, ఇప్పటికే ఉన్న గడ్డ పెరగకుండా ఆపడానికి సహాయపడుతుంది. అయితే రక్తం గడ్డ కట్టడం అది అతుక్కొని గట్టిగా మారే ప్రారంభ దశలో కొన్ని రోజులలో మాత్రమే థ్రోంబోలిటిక్స్ ప్రభావవంతంగా పనిచేస్తుంది. తీవ్రమైన పల్మనరీ ఎంబోలిజం(పి. ఈ.,) కేసులలో, సర్జికల్ ఎంబోలెక్టమీ, ఓపెన్ సర్జరీ లేదా పల్మనరీ ధమనుల నుండి నేరుగా గడ్డను తొలగించడానికి ఒక ఇన్వాసివ్ ప్రక్రియ నిర్వహిస్తారు. కానీ ఈ ఇన్వాసివ్ ప్రక్రియలో అధిక సంక్లిష్టతలు ఉన్నందున ఈ శస్త్రచికిత్సను ఎంపిక చేయడం రిస్క్. యు.ఎస్. ఏ.,లో అభివృద్ధి చేసిన అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ" (పి.టి.) అనేది ఊపిరితిత్తుల నుండి బ్లడ్ క్లాట్స్ ను తొలగించడం ద్వారా పల్మనరీ ఎంబోలిజం పేషెంట్లకు చికిత్స చేయడంలో సహాయపడే అతితక్కువ ఇన్వాసివ్ ప్రక్రియ. ఇది ప్రస్తుతం గుండెపోటు మరియు బ్రెయిన్ స్ట్రోక్‌కి ఇచ్చే చికిత్సకు సమానంగా ఉంటుంది, ఇది కాథెటర్ ఆధారిత బ్లడ్ క్లాట్ రిమూవల్, అత్యుత్తమ ఫలితాల కోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అత్యుతమ హై-ఎండ్ ఇమేజింగ్ టెక్నాలజీ, రిస్క్ స్ట్రాటిఫైయింగ్ టూల్స్ ద్వారా క్లాట్స్ ను గుర్తించడం, హై-రిస్క్ పల్మనరీ ఎంబోలిజం పేషెంట్ల కోసం ఈ అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ" ఒక అద్భుత వరం. మెకానికల్ థ్రోంబెక్టమీ ద్వారా ఊపిరితిత్తుల నుండి బ్లడ్ క్లాట్స్ ను తొలగించడం వలన పేషెంట్ వేగంగా కోలుకోవడం, తక్కువ సమయం ఐ.సి.యు.,, ఆసుపత్రిలో ఉండడం, రక్తస్రావం సమస్యలు, పల్మనరీ హైపర్‌టెన్షన్ అభివృద్ధి వంటి దీర్ఘకాలిక సమస్యలు తగ్గుతాయని, డాక్టర్. సి. రఘు, తెలియజేసారు.

యశోద హాస్పిటల్ సికింద్రాబాద్‌లోని బహుళ విభాగాల వైద్యులు, డాక్టర్. సి. రఘు, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్. హరి కిషన్ గోనుగుంట్ల, సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, డాక్టర్. విక్రమ్ నాయుడు కార్డియో-థొరాసిక్ అనస్తీటిస్ట్ మరియు డాక్టర్. హేమలత కార్డియాక్ ఇంటెన్సివిస్ట్ కలిసి టీమ్ లీడ్ చేశారు. యశోద హాస్పిటల్స్ లో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందం 24 గంటల పర్యవేక్షణతో రిషికేష్ చాలా తక్కువ సమయంలో అద్భుతమైన రికవరీ సాధించి కేవలం ఐదు రోజులలో హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేయగలిగామని, డాక్టర్. సి. రఘు, తెలిపారు.

# కార్ ధ్వంసం చేసి, అర్ధరాత్రి ఇంట్లోకి చోచ్చు కొచ్చిన నాగేందర్, మరో వ్యక్తి పై చర్యలు తీసుకొని ఎస్.ఐ. బాదితుడు, అమర్ నాథ్



హైదరాబాద్ /మేజర్ న్యూస్ :ఇంటి ముందు పార్క్ చేసిన తన వాహనాన్ని ధ్వంసం చేశారని పోలీసులను ఆశ్రయిస్తే, నిందితుల ముందే నల్లకుంట పోలేదు స్టేషన్ ఎస్.ఐ. శ్రీనివాస్, తమపైనే రౌడీ షీట్ తెరుస్తానని బెదిరించారని, న్యూ నల్లకుంట కు చెందిన బాదితుడు చావ. అమర్ నాథ్ వాపోయారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14రాత్రి ఇంటి ముందు నిలిపిన నిషా న్ మాగ్నెట్. కార్ ను విలేకరి గా చెప్పుకుంటున్న నాగేందర్ (అతను ఏ దిన పత్రిక లో పనిచేయడం లేదు) వ్యక్తి ఉద్దేశ్య పూర్వకంగా ధ్వసం చేయడం జరిగిందని, సి.సి. ఫూటేజీ ఆధారాలతో స్థానిక నల్ల కుంట. పోలీసులకు పిర్యాదు చేయగా, అక్కడి ఎస్ ఐ. శ్రీనివాస్ నేటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పైగా తమనే దూర్భాషలు ఆడారని అమర్ నాథ్ ఆరోపించారు. పైగా నిందితుడు తో పాటు మరో ఐదు గురు వ్యక్తులు అర్థ రాత్రి 12గంటలకు తమ ఇంట్లోకు చోచ్చు కొచ్చి తమ భార్య, పిల్లతో పాటు తనను భయ బ్రాంతులకు గురించేస్తూ. కెమెరాతో మా ఫొటోలు, ఇంటి ఫొటోలు తీసుకుని. తమపై దాడికి తెగబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశం పై తిరిగి పోలీ సులను ఆశ్రయిస్తే ఎస్ ఐ శ్రీనివాస్ తమనే బెదిరించారని, నిందితులపై నేటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెనకేసుకొస్తుంన్నారని ఆరోపించారు.ఇదే అంశం పై నల్ల కుంట వెల్ఫేర్ అసోసి ఏషన్ నాయకులు సదరు ఎస్ ఐ కి తిరిగి పిర్యాదు చేయగా, వారి సైతం అయన అవమానించి, నిందితులకు కొమ్ముకాన్నా స్తూన్నా రని, నిందితుడు, నాగేందర్ పై అదే కాలని కి చెందిన 4కేసులు నల్ల కుంట పోలీస్ స్టేషన్ లో మూలుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. పాత రామాలయం వీధి, స్వామి వివేకానంద విగ్రహం, ఓల్డ్ నల్ల కుంట లోని అనేకమంది గృహస్తులను బెదిరించి, దాడులు చేస్తూ, మద్యం మత్తులో ఆడవాళ్ళతో అసబ్యంగా ప్రవర్తించి న చరిత్ర నాగేందర్ దని,కాలనీలో ఎవరిని అయినా అడగొచ్చు న్నారు. తమ కేసు విషయం ఏమయిందని అడిగితె అసలు పిర్యాదే మీరు ఇవ్వలేదని బుకయిస్తు నొందితులను కాపాడుతున్న ఎస్ ఐ, ద్వారా తమకు న్యాయం జరుగదని అమర్ నాథ్ స్పష్టం చేశారు. వాహనాన్ని ధ్వసం చేసిన నిందితుల నుండి తనకు,తమ కుటుంబం కు ప్రాణ హాని ఉందని,సదరు ఎస్. ఐ, నిందితులు నాగేందర్, అతని మిత్రులు, తమ పై నే ప్పు తప్పుడు కేసు పెట్టె ప్రమాదం ఉందని, అమర్ నాథ్ భయాందోళనలు వ్యక్తం చేశారు. నీదితులపై పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని అమర్ నాథ్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణాలో బాల్ వివాహ ముక్త్ భారత్ ప్రచారానికి భారీ మద్దతు

హైదరాబాద్ మేజర్ న్యూస్ :భారత ప్రభుత్వం చేపట్టిన 'బాల్ వివాహ ముక్త్ భారత్' ప్రచారానికి తమ మద్దతును తెలియజేస్తూ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జెఆర్‌సి) కూటమి నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొనడానికి వేలాది మంది ప్రజలు తెలంగాణ అంతటా వీధులు, పాఠశాలలు, రోడ్లు మరియు మార్కెట్‌లలో ముందుకు వచ్చారు. 25 జిల్లాల్లోని 1750 గ్రామాల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు, క్యాండిల్‌లైట్‌లు, రోడ్‌షోలు జరిగాయి. ఒక సామాజిక ప్రయోజనం కోసం అపూర్వమైన సంఘీభావ ప్రదర్శనలో, పోలీసు స్టేషన్లు, కోర్టు గదులు, పంచాయితీ సభ్యులు, విశ్వాస నాయకులు, పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయులు, పిల్లలు మరియు బాల్య వివాహాల నుండి బయటపడినవారు బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతిజ్ఞ చేశారు మరియు అదే విధంగా నివేదించారు.దేశంలోని 400 జిల్లాల్లో 250కి పైగా ఎన్‌జీవోల భాగస్వాములను కలిగి ఉన్న జెఆర్‌సి కూటమి బాల్య వివాహాలను నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణలోని 25 జిల్లాల్లో స్థానిక పరిపాలనతో కలిసి పని చేస్తోంది. జెఆర్‌సి కూటమి భాగస్వాములు చట్టపరమైన జోక్యాల ద్వారా భారతదేశం అంతటా 2,50,000 కంటే ఎక్కువ బాల్య వివాహాలను నిరోధించారు.కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి బాల వివాహ ముక్త్ భారత్ ప్రచారాన్ని నవంబరు 27న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభించారు, బాల్య వివాహాలను అంతం చేసే బాధ్యతను తోటి పౌరులకు అందించాలని పిలుపునిచ్చారు. దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు మరియు పాఠశాలల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఆమె ప్రతిజ్ఞ చేయించారు మరియు ప్రచారం 25 కోట్ల మందికి చేరువయ్యే అవకాశం ఉంది. ప్రారంభోత్సవం సందర్భంగా బాల్య వివాహాలను నివేదించడం కోసం జాతీయ పోర్టల్‌ను కూడా ఆవిష్కరించారు.రాష్ట్రమంతటా వివిధ జిల్లాల్లో, గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్న వారిచే "బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. నా కుటుంబం, పరిసరాలు లేదా సంఘంలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకుంటానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. బాల్యవివాహాలు జరిగినప్పుడు పంచాయతీకి మరియు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను", అని ప్రతిజ్ఞ చేయించారు.సాధరణంగా బాల్య వివాహ బాధితలు ఎటువంటి స్వేచ్ఛ లేకుండా హీనమైన బానిస జీవితాన్ని గడుపుతారు. అంతేకాకుండా, శ్రామిక శక్తిలో మహిళలు పాల్గొనకపోవడానికి బాల్య



వివాహాలు అతిపెద్ద కారణం.జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే- జాతీయంగా 20-24 ఏళ్ల మధ్య వయసున్న 23.3 శాతం మంది మహిళలు 18 ఏళ్లు నిండకముందే పెళ్లి చేసుకున్నారని, ఇది తెలంగాణాలో 23.5 శాతం ఉందని నివేదించింది. "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కూటమిలోని 250 కంటే ఎక్కువ ఎన్‌జీవోలలో ఉన్న నా సహచరులు అవిశ్రాంత ప్రయత్నాలతో పాటు మిలియన్ల మంది బాలికలు మరియు తల్లుల బాధ మరియు స్థితిస్థాపకత మాకు ఈ చారిత్రాత్మక క్షణాన్ని తెచ్చిపెట్టాయి. మేము ముందుకు సాగుతున్నప్పుడు, నివారణ, రక్షణ మరియు ప్రాసిక్యూషన్ సామరస్యంగా పని చేసే సంస్కృతిని పెంపొందించడానికి మరియు ఒకదానికొకటి పూరకంగా, శాశ్వత ప్రవర్తనా మార్పును నడపడానికి భాగస్వామ్యాలను పెంచడానికి మేము రాష్ట్రంలోని ప్రభుత్వ సహకారం కోసం చూస్తాము" అని జెఆర్‌సి వ్యవస్థాపకుడు, భువన్ రిభు అన్నారు.


# బండ్లగూడ జాగిర్‌లోని వాంటేజ్ మాల్‌లో మ్యాక్స్ ఫ్యాషన్ 36వ స్టోర్ ప్రారంభం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్ ఫ్యాషన్ తమ 36వ స్టోర్ హైదరాబాద్ బండ్లగూడ జాగిర్ లోని వాంటేజ్ మాల్‌లో ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఇది 75వ స్టోర్‌గా పేరుగాంచింది. సువిశాలమైన విస్తీర్ణంగల ఈ నూతన మ్యాక్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత, ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. అలాగే ఈ స్టోర్ హైదరాబాద్ ఫ్యాషన్ వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా ఉంది. అన్నివర్గాల వారికి అందుబాటులో ధరలు ఉండటం విశేషం. వినియోగదారులు తాము చెల్లించిన ధరకు తగిన నాణ్యమైన దుస్తులను మ్యాక్స్ స్టోర్లలో పొందొచ్చు. కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, ఫ్యాషన్ యాక్సరీస్ కోసం, విలక్షణమైన, ప్రత్యేక గొప్ప షాపింగ్ అనుభవం కోసం మ్యాక్స్ స్టోర్‌ను సందర్శించవచ్చు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవ ఆఫర్ కింద మూడు రోజులపాటు ప్రతి ఒక్కరికీ రెండు కొంటే ఒకటి ఉచితం (బీ2జీ1). అంతేకాకుండా అతి తక్కువ ధర రూ.149 నుండి ఫ్యాషన్ దుస్తులును అందిస్తున్నదని మ్యాక్స్ ఫ్యాషన్ యాజమాన్యం తెలియజేసింది. కాబట్టి గొప్ప ఫ్యాషన్ షాపింగ్ అనుభవాన్ని ఆనందించడానికి ఇప్పుడే మ్యాక్స్ స్టోర్‌ని సందర్శించాలి అని కోరారు.

# సృజనాత్మకత- ఇంజనీరింగ్ నైపుణ్యాల ప్రదర్శన

## గీతంలో విజయవంతంగా ఇంజనీరింగ్ తొలి ఏడాది విద్యార్థుల ప్రాజెక్టు ఎక్స్ పో







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఇంజనీరింగ్ తొలి ఏడాది విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న అసాధారణ సృజనాత్మకత, ఇంజనీరింగ్ నైపుణ్యాలను వెలితీసేలా శుక్రవారం 'ప్రాజెక్టు ఎక్స్ పో'ను నిర్వహించారు. టెక్నాలజీ ఎక్స్ ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ (టీపీఈ) లాబొరేటరీలో ఏర్పాటు చేసిన ఈ ఒకరోజు పోటీలో దాదాపు పది సాంకేతిక బృందాలు తమ వినూత్న ప్రతిభను ప్రదర్శించాయి. కాయిన్ ఆధారిత మొబైల్ ఛార్జింగ్ పరికరం (అంటే మనవద్ద ఛార్జర్ లేకపోయినా బజారులో కాయిన్ వేసి ఛార్జింగ్ చేసుకునేలా), వేలిముద్ర ఆధారిత ఓటింగ్ యంత్రం (అంటే దొంగ ఓట్లు, రిగ్గింగ్ లకు మంగళం పాడేలా), మోపింగ్ రోబోట్, లైన్ ఫాలోయింగ్ రోబోట్, లైట్ సీకింగ్ రోబోట్, స్మార్ట్ బ్లైండ్ స్టిక్, రోబోటిక్ ఆర్మ్, పొగను గుర్తించే పరికరం, ఆటోమేటెడ్ వాక్యూమ్ క్లీనర్ వంటి ప్రాజెక్టులను తొలి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శించారు. గీతం పూర్వ విద్యార్థి, జీరో మొబైల్ వ్యవస్థాపకుడు విజయ్, ఆయన సహ వ్యవస్థాపకులు మరో ఇద్దరితో కలిసి ఈ ప్రదర్శనలో ఉంచిన పదింటిలో మూడు ప్రాజెక్టుల ను విజేతలుగా ఎంపిక చేశారు. 'అత్యాధునిక ల్యాబ్ లను నెలకొల్పి విద్యార్థులకు అభ్యాసంతో కూడిన విద్యను గీతం అందించడమే గాక, వారిలో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడం గర్వకారణమని' విజయ్ వ్యాఖ్యానించారు. విద్యార్థులను ఆవిష్కరణల వైపు పురిగొల్పడం గీతం నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ప్రొఫెసర్ పున్నా ఈశ్వరయ్య మాట్లాడుతూ, 'టీపీఈ ల్యాబ్ లక్ష్యం విద్యార్థి కెరీర్ ప్రారంభ దశలోనే సాంకేతిక అంశాలను పరిచయం చేయడం. ఉత్పత్తులను సాధించడానికి తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను ప్రేరేపిస్తున్నాం. వారు ఒక కాన్సెప్ట్ తో ముందుకు వచ్చి, దాని కార్యాచరణను ప్రదర్శించడానికి ఉత్పత్తిని రూపొందించాలని వివరించారు. ముగ్గురు న్యాయ నిర్ణేతలతో కూడిన వ్యవస్థాపకుల ప్యానెల్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలలో వారు సమకూర్చుకున్న అనుభవంతో ప్రతి ప్రదర్శనను నిశితంగా పరిశీలించి, వాటిని మెరుగుపరచడానికి తగిన సూచనలు,సలహాలను అందజేశారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసి,వారు మరిన్ని ప్రాజెక్టులు చేపట్టేలా ప్రోత్సహించారు.

# 'నమస్తే'అంటూ వెళ్ళిపోయిన దానకర్ణుడు అరిగపూడి విజయ్‌కుమార్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అపర దానకర్ణుడిగా పేరుతెచ్చుకున్న అరిగపూడి విజయ్‌కుమార్ 26న మంగళవారం రాత్రి 9గం.లకు గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. 29 శుక్రవారం జూబ్లీహిల్స్‌లో అంత్యక్రియలు జరిగాయి. కళారంగంలోనూ, సేవారంగంలోని ఎన్నో దానాలు చేసి తన సేవాహృదయాన్ని చాటు కున్నారు. 'నమస్తే నమస్తే నమస్తే' అంటూ ప్రతి కళావేదికపై అభివాదం చేస్తూ ఆత్మీయంగా పలకరించే విజయకుమార్ ఇకలేరనే వార్త నగరంలోని ఆత్మీయులు కళాసంస్థల ప్రతినిధులు దుఃఖానికి గురయ్యారు. సాంస్కృతిక విలేకరులు దానకర్ణుడు విజయ్‌కుమార్‌మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఓ ప్రకటనలో నివాళులు అర్పించారు. డబ్బుకంటే చదువే ముఖ్యమని విజయ్‌కుమార్ పలు వేదికలపై చెప్పేవారు. మంచితనం అనేది పిచ్చిది అని ఎవరైనా అంటే తాను పిచ్చోడినే అని ఇటీవలే ఎస్వీకేలో జరిగిన ఓ సాంస్కృతిక కార్యక్రమంలో విజయ్‌కుమార్‌పేర్కొనడాన్ని విలేకరులు గుర్తుచేసుకున్నారు. విజయ్‌కుమార్ ఆత్మకు శాంతి కలగాలని వారు దైవాన్ని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు.

# 'స్వయం' వెలుగులు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ చిక్కడపల్లి బాపూనగర్ లో శ్రీసాయి స్వయం సహాయక సంఘం నిర్వాహకులు డీ.శారద, లావణ్య, విజయ,శశిరేఖ క్యాంటిన్,కేటరింగ్ ను 10లక్షల ఆర్థికసహకారంతో ప్రారంభించారు. ఈ క్యాంటిన్‌ను శుక్రవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాలు కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అనురాగ్ యూనివర్సిటీలో హ్యాకథాన్ ప్రారంభం

- నమోదైన **925** మందిలో **366** మందితో ప్రారంభం
- పాల్గొనేవారికి ఆరు సమస్య లు ఇవ్వబడ్డాయి - సులభంగా యాక్సెస్ చేయగల వెబ్‌సైట్‌ను రూపొందించడం
- ఆటిజం మద్దతు కోసం ఎమోషన్ డిటెక్షన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఇన్నోక్వెస్ట్ 1, 30 గంటల నిడివి గల హ్యాకథాన్‌లో 925 పేరు నమోదు చేసు కోగా ఎంపిక చేసి 360 మంది పాల్గొం టున్నారు. ఇది అనురాగ్ యూని వర్సిటీలో శుక్ర వారం ఉదయం నగరం లోని వెంకటా పూర్‌లోని వారి క్యాం పస్‌లో ప్రారం భమ యింది. హ్యాకథాన్‌ను మైక్రోసాఫ్ట్ కన్సల్టెంట్లు అంకితా సింగ్, నేత్ర కె లాంఛనంగా ప్రారంభించారు. రెస్కిల్, మైక్రోసాఫ్ట్ సహకారంతో అనురాగ్ విశ్వవిద్యాలయం నిర్వహించింది, ఇది ప్రభావవంతమైన, కలుపుకొని ఉన్న ఆవిష్కరణలను నడపడానికి , మెషిన్ లెర్నింగ్, మైక్రోసాఫ్ట్ కోపైలట్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ప్రభావితం చేయడంపై దృష్టి పెడుతుంది.పాల్గొనేవారు వాస్తవ-ప్రపంచ సమస్యలు, సవాళ్లకు వినూత్న పరిష్కారాలతో ముందుకు రావాలి, ప్రాప్యతను పునర్నిర్వచించే నమూనాలను సృష్టించాలి. పరిష్కారాలు సంభావిత స్కెచ్‌లు, పేపర్ ప్రోటోటైప్‌ల నుండి అధునాతన డిజిటల్ మాక్-అప్‌ల వరకు ఉంటాయి. ఇది పాల్గొనేవారి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం యొక్క వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రారంభోత్సవానికి ముందు, యాక్సెసిబిలిటీ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు టూల్స్, నాలెడ్జ్‌తో పాల్గొనేవారిని సన్నద్ధం చేయడానికి గురువారం బూట్ క్యాంప్ నిర్వహించబడింది. 30 గంటల ఆలోచన, ఆవిష్కరణ, సృష్టి, ప్రపంచాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావడానికి రూపొందించబడిన ప్రభావవంతమైన ప్రోటోటైప్‌లతో ఇది ఆదివారం సాయంత్రం ముగుస్తుంది. 925 మంది వ్యక్తులు నమోదు చేసుకున్నారు, పరివర్తనాత్మక ఆలోచనలను ప్రదర్శించారు.366 మంది ఇన్నోక్వెస్ట్ సిరీస్ -1 కోసం షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు. వారికి యాక్సెసిబిలిటీ-ఫోకస్డ్ డిజైన్‌పై ప్రత్యేక అంతర్దృష్టులను అందిస్తూ 12 మంది మెంటార్లు, 3 న్యాయమూర్తుల ద్వారా నిపుణుల మార్గదర్శకత్వం అందించబడింది. పాల్గొనేవారికి ఆరు సమస్య స్టేట్‌మెంట్లు అందించబడ్డాయి. ఆటోమేటెడ్ యాక్సెసిబిలిటీ చెకర్ 2. ఆటిజం మద్దతు కోసం ఎమోషన్ డిటెక్షన్ 3. దృష్టి లోపం ఉన్నవారికి ఇండోర్ నావిగేషన్; 4. ఏకీకృత ప్రాప్యత డాష్‌బోర్డ్ 5. క్యాప్షనింగ్ ట్రాన్స్క్రిప్షన్ టూల్ 6. రియల్-టైమ్ సైన్ లాంగ్వేజ్ ఇంటర్ప్రెటర్. పైన పేర్కొన్న సమస్య స్టేట్‌మెంట్లలో ఏదైనా ఒకదానిపై పని చేయచేయవలసి ఉంటుంది. ఇచ్చిన సమయ వ్యవధిలో పాల్గొనేవారు ఈ టాస్క్‌లలో ఏదైనా ఒకదానిపై పని చేయాలి. (వెబ్ కంటెంట్ యాక్సెసిబిలిటీ మార్గదర్శకాలు) ప్రమాణాల ఆధారంగా యాక్సెసిబిలిటీ సమస్యల కోసం వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేయండి. విశ్లేషణ సూచనల కోసం కోడ్‌ను రూపొందించడానికి వారు తప్పనిసరిగా కోపిలట్‌ను ఉపయోగించాలి. వారు నిజ సమయంలో భావోద్వేగాలను గుర్తించడానికి కంప్యూటర్ దృష్టిని ఉపయోగించే సాఫ్ట్‌వేర్‌ను సృష్టించాలి, ఆటిజం ఉన్న వినియోగదారులకు సామాజిక సూచనలను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది.వారు వివిధ ప్రాప్యత సాధనాలను (స్క్రీన్ రీడర్లు, టెక్స్‌ల మాగ్నిఫైయర్లు) ఏకీకృతం చేసే అనుకూలీకరించదగిన డాష్‌బోర్డును సృష్టించాలి. స్పీచ్ రికగ్నిషన్, లాంగ్వేజ్ ప్రాసెసింగ్ కోసం కోపైలట్ ఉపయోగించండి. వర్చువల్ సమావేశాల సమయంలో నిజ సమయంలో సంకేత భాషను అనువదించే బ్రౌజర్ పొడిగింపును అభివృద్ధి చేయాలి . వీడియో ప్రాసెసింగ్ మరియు సంజ్ఞ గుర్తింపు కోసం ఉపయోగించాలి. ఇన్నోక్వెస్ట్ హ్యాకథాన్ కంటే ఎక్కువ సాంకేతికత యొక్క పరివర్తన శక్తి ద్వారా చేరికను పెంపొందించడం ద్వారా వికలాంగ సమాజాన్ని సాధికారపరచడం ఇది ఒక లక్ష్యం. పాల్గొనేవారు విలువైన అంతర్దృష్టులను పొందుతారు, సంచలనాత్మక పరిష్కారాలపై సహకరిస్తారు. అధునాతన సాధనాలను ఉపయోగించి ఆవిష్కరణల సరిహద్దులను ముందుకు తెస్తారని, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జి.విష్ణుమూర్తి తెలిపారు. ఇంజనీర్లు సృజనాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయాలి. వాటిని అమలు చేయాలి అని ఆయన అన్నారు.మొదటి మూడు విజేత జట్లకు మైక్రోసాఫ్ట్ సరుకులతో పాటు వరుసగా రూ. 10,000/-, 7000/- , 5000/- నగదు బహుమతులు అందజేయబడతాయి. మైక్రోసాఫ్ట్ నుండి సమన్విత హరిచందన్, శ్రావ్య బండారు, సురేష్ పటంశెట్టి మెంటర్లు, అజ్మర్ ఉద్దీన్ ఖాన్, ధ్రువ్ మాథుర్, రెస్కిల్ నుండి నిరుపమా సింగ్, డాక్టర్ సిద్దార్థ ఘోష్, డాక్టర్ ఎం. శ్రీనివాస్ రావు, ప్రొఫెసర్ ఎం. ముత్తా రెడ్డి, అనురాగ్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ ప్రారంభోత్సవంలో సమన్వయకర్తలు డాక్టర్ బి.రవీందర్‌రెడ్డి, ఎస్.దీపిక పాల్గొన్నారు.

# రహీం ఖాన్ ఇక లేరు...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :రవీంద్రభారతిలో స్టేజీ అసిస్టెంట్‌గా 33యేళ్ళుసేవలు అందించిన సీనియర్ ఉద్యోగి రహీంఖాన్ గురువారం అనారోగ్యంతో మరణించారు. గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో వీఆర్‌ఎస్ తీసుకున్న రహీంఖాన్ ఇకలేరనే వార్త దిగ్భ్రాంతికి గురిచేసింది. రవీంద్రభారతి ఉద్యోగులు, కళాకారులు, కళాసంస్థల ప్రతినిధులు ఓ పత్రికాప్రకనలో సంతాపం తెలిపారు. నివాళులు అర్పించారు.

## 'దీక్షదివాస్'కు తరలిన ఉద్యమకారులు, నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేర కు శుక్రవారం మౌలాలి డివిజన్ కు చెందిన తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్కాజిగిరిలో దీక్ష దివాస్ కార్యక్రమానికి తరలి వెళ్ళారు. అనం తరం వారు మల్కాజిగిరి చౌరస్తా నుంచి కార్ల ర్యాలీతో అల్వాల్ మీదుగా దుండిగల్ లోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మోనార్ భాగ్యానంద్ రావు,ఉస్మాన్, తోట నాగేష్ , శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, సీనియర్ నాయకులు అమీనుద్దీన్, ఉష శ్రీ, ఆదినారాయణ ముదిరాజ్, జోగు శ్రీనివాస్, వంశీముదిరాజ్, గౌలీకర్ దినేష్ కుమార్,బుద్ధి నర్సింగ్ రావు, బాలస్వామి, రాందాసు నాగ రాజు, నవాబ్, బాల్ రెడ్డి,రాణిగౌడ్ తదితరు లు పాల్గొన్నారు

# నేటితో ముగియనున్న ఓటిఎస్ గడువు

● చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ● డిసెంబర్ 1 నుంచి బకాయిదారులపై చర్యలకు సిద్ధం!



హైదరాబాద్ మేయర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మహానగరంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న నీటి బిల్లుల బకాయింపుల చెల్లింపునకు ప్రభుత్వం ప్రకటించిన వన్ టైమ్ సెటిల్ మెంట్–2024 (ఓటీఎస్) పథకం నేటితో ముగియనుంది. ఈ నెల 30వ తేదీతో బిల్లులు చెల్లించే గడువు పూర్తవుతుంది. ఈ లోవు ఓటీఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. గడువు లోవు పెండింగ్ లో ఉన్న అసలు మొత్తం కడితే.. ఎలాంటి వడ్డీ, ఆలస్య రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. గడువు పూర్తయిన తర్వాత చెల్లిస్తే, పెండింగ్ బిల్లుల మీద వడ్డీతో పాటు పెనాల్టీ కట్టాల్సి వస్తుంది. అక్టోబర్ లో ప్రారంభమైన ఈ పథకం ఆ నెల చివరి వరకు కొనసాగింది. అయితే పండగలు రావడం, ప్రజలు సొంతూళ్లకు వెళ్లడం, ఆర్థిక భారం పడటంతో పథకాన్ని సరిగా వినియోగించులేకపోయారు. మరోసారి పథకం గడువును పెంచాలని వారి నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో జలమండలి.. పథకం గడువును పెంచాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం.. మరో నెల అంటే నవంబర్ ఆఖరి వరకు పొడిగించేందుకు అనుమతి ఇచ్చింది. ప్రజల నుంచి వినతులు రావడంతో ఇప్పటికే ఒకసారి గడువు పెంచిన ప్రభుత్వం.. ఈ పథకాన్ని మరోసారి పెంచే అవకాశం లేదు. పథకం గడువు ముగిసిన అనంతరం.. బిల్లులు పెండింగులో ఉన్న వినియోగదారులపై డిసంబర్ 1 నుంచి చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అవసరమైతే వారి నల్లా కనెక్షన్ సైతం తొలగించనున్నారు. బిల్లులు చెల్లించే విధానం జలమండలి కార్యాలయాలు, ఆన్ లైన్ విధానంలో మీ–సేవ, ఏపీ ఆన్ లైన్ కేంద్రాలు, ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, , , , జలమండలి అధికారిక వెబ్ సైట్, లైన్ మెన్ల ద్వారా చెల్లించవచ్చు.

## మహాత్మా జ్యోతిరావు బాపూ పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎం.బి. కృష్ణాయాదవ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బడుగు,బలహీన వర్గాల అశాజ్యోతి స్వర్గీయ మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకునిమల్లాపూర్‌లోగల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్ తదితరులు పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి పాల్గొని,మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు,సంక్షేమ పథకాలను బడుగు,బలహీన వర్గాల చెంతకు చేర్చినప్పుడే, బి.సి.లందరు ఆర్థికంగా ఎంతో ఏదిగేందుకు తగిన దోహదం చేస్తుందన్నారు.

# సమస్యలపై సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌కు వినతి


హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ సికింద్రాబాద్ మునిసిపల్ జోనల్ కమిషనర్ ఎన్ రవి కిరణ్ ను శుక్రవారం కలిసి డివిజన్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. చంద్ర నగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు. ఎలక్ట్రికల్ మరియు హార్టికల్చర్ అధికారులు చెట్లను నరికి తొలగించక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అడిగితే కాంట్రాక్ట్ అయిపోయింది కనుక ఎత్తలేకపోతున్నామని బదులు ఇస్తున్నట్లు చెప్పారు. స్ట్రీట్ లైట్స్ సక్రమంగా పనిచేయడం లేదని , వాటి క్వాలిటీ సరిగా ఉండక రిపేర్ కి వెళ్లి రావడం ఆలస్యం జరుగుతుందని చెప్పారు. దీంతో బస్తీల్లో దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు కమిషనర్ కు తెలిపామని అన్నారు.డివిజన్ బ్యూటిఫికేషన్లో జరుగుతున్న వాల్ పెయింట్ ని ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ కుమార్, శేఖర్, పాల్గొనడం జరిగింది.






ఎర్రగడ్డ... తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ దీక్ష చేసి 15 యేండ్లు గుడుస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ అద్వర్యంలో శుక్రవారం నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి ఆ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలతో కలిసి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నేతలు రసూల్, జావిద్, అజీం, శ్రీకాంత్, నర్సింగ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి బిల్లుల చెల్లింపు గడువును పొడిగించాలంటూ జల మండలి ఏం.డి.కి వినతిపత్రం అందజేసిన నగర బి.జె.పి.నేతలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్న్యూస్ః జంట నగరాల్లో మంచినీటి బిల్లుల చెల్లింపుకోసం పేద,మధ్యతరగతి ప్రజలను ఇబ్బందుకలు గురిచేయవద్దని,బిల్లుల చెల్లింపు గడువును పొడిగించాలంటూ శుక్రవారం బి.జె.పి.హైదరాబాద సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతంరావు జలమండలి ఎం.డి.ఆశోక్‌రెడ్డినికల్సి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం బి.జె.పి. ఆధ్వర్యంలో జల మండలి ఎం.డి. కార్యాలయానికి వెళ్ళి,వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలో తాగునీటి బిల్లుల చెల్లింపుకు ఈ నెల 30వ తేది గడువును విధించారని,బిల్లులు చెల్లించనివారి కలెక్షన్లు తొలగిస్తామని ప్రజలపై ఒత్తిడికి గురిచేస్తున్నారని,దీనివల్ల ప్రజలు తీవ్ర మానసిక ఒత్తిళ్లకు గురిఅవుతారని ఆయన ఆందోళనను వ్యక్తంచేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బిల్లుల చెల్లింపు గడువును పెంచడంతోపాటు వాయిదాల పద్ధతిలో బిల్లులు చెల్లించేందుకు తగిన అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ప్రజలనుంచి ముక్కు పిండి డబ్బులు వసూలుచేస్తే, బి.జె.పి. పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై. అమృత,నియోజకవర్గం కన్వీనర్లు కొల్లూరు పవన్‌కుమార్,శ్యామ్‌రాజ్,నేతలు నర్సింగ్‌రావు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




రహ్మత్‌నగర్... బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ అద్వర్యంలో శుక్రవారం నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి ఆ పార్టీ హెచ్‌ఎఫ్‌నగర్ పేజ్–2 బస్తీ అధ్యక్ష్యులు అబ్దుల్ ఘని పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలతో కలిసి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నేతలు ఫయాజ్, రహూఫ్, చోటు, భషీర్, అరుణ్, హర్షద్, అహమ్మద్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిని సరఫరా చేస్తున్న నలుగురు నిందితుల అరెస్ట్

## –రూ.3,90,000ల విలువైన గంజాయి స్వాధీనం

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, హుమాయున్‌నగర్ పోలీసులు సంయుక్తంగాకల్సిగంజాయిని సరఫరా చేస్తున్న,రవాణా చేస్తున్న నలుగురు నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి 14.5 కిలోల రూ.3,90,000ల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయ....కార్వాన్ అమ్లాపూర్‌కు చెందిన హజారి దినేష్(35),సరఫరాదారుడు, ఒడిస్సా గజపతి జిల్లాలోని గలిమేరా ప్రాంతానికి చెందిన అజిత్ నాయక్ (26),జిజేష్ మాలీ(22),రవాణాదారుడు), ధూల్‌పేట్‌కు చెందిన ముఖేష్ సింగ్ (సబ్ పెడ్లర్),జీన్సిచౌరాహికిచెందిన సుశీల్ సింగ్ (28) (పెడ్లర్)లు కల్సి అక్రమంగా ఒడిస్సా,విశాఖ పట్నంనుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలుచేసి, నగరంలోకి దిగుమతి చేసుకుని, గుట్టుచప్పుడుగా గంజాయిని అమ్ముతున్నారు. ఆర్థిక ఇబ్బందులనుంచి బయటపడేందుకు వీరు ఈ వృత్తిలోకి ప్రవేశించారు. హజారి దినేష్ సింగ్ మాత్రం 2011లో షాహినాయత్‌గంజ్ పోలీసులు అరెస్టుచేసి,జైలుకు పంపారు. ఆతర్వాత తిరిగి టప్పాచబుత్ర ,మంగళ్‌హాట్,యాచారం,ధూల్‌పేట్ ఏక్సైజ్ పోలీసులుకూడ అరెస్టుచేసి,జైలుకు పంపినప్పటికి,అతనిలో ఏమాత్రం మార్పు రాలేదు. 2021లో ఇతనిమీద పి.డి. యాక్టును ప్రయోగించడం జరిగిందని,విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్,హుమాయున్‌నగర్ పోలీసులుకల్సి దాడులు నిర్వహించి,నలుగురు నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి 9.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఏ. నాగార్జున ,ఎస్.ఐ.లు పి. నాగరాజు,ఎం. అనంత చారి,ఎస్.కరుణాకర్‌రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాల సింహగర్జన కరపత్రాల ఆవిష్కరణ




అల్లాపూర్, మేజర్ న్యూస్ :మూతి నగర్ లో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర డిసెంబర్ ఒకటో తేదీ న జరిగే సింహగర్జన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో చైర్మన్ బొట్టు శివ, కో చైర్మన్ జై భీమ్ యాదగిరి, దశరథ్ , లక్ష్మణమూర్తి, తిరుపతి, మరియు సంపత్ పాల్గొనడం జరిగింది.